18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 03 డిసెంబర్ 2024 | పేజీలు 16

సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతుకు

# రూ.1.18 కోట్ల మంజూరు

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని సాంఘిక సం క్షేమ వసతి గృహాల మరమత్తుకు రూ.1.18కోట్ల మంజూరైనట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని తాడిమర్రి బాలుర వసతిగృహం, ధర్మవరంలోని బాలుర వసతి గృహం, బాలికల వసతిగృహ భవనాలుశిథిలావస్థలో ఉండటంతో రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వామి దృష్టికి తీసుకెళ్లి భవనాల మరమత్తు కోసం నిధులు. మంజూరు చేయించానని ఆయన ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని పలు వసతి గృహాల్లోని భవనాలు శిథిలావస్థలో ఉం డటంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు చూశానని, ఇలాంటి అసౌకర్యాల నడుమ విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆలోచించి సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి మరమత్తుల కోసం వెంటనే నిదులు మంజూరు చేయించినట్టు మంత్రి తెలిపారు. ధర్మవరం ప్రాంతంలో విద్యాభివృద్ధికోసం త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతానని మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు.




సికెపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# అవినీతిల్ కుమార్..!

## సస్పెండై తిరిగొచ్చినా మారని తీరు..

ఎనీ డెస్క్ అసలు పాత్రధారి ఇతగాడే..

దాదులూరు 373-1ఏ 2.50 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్..

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..

ఇద్దరు అనుకూల డాక్యుమెంట్ రైటర్లను పెట్టుకుని వ్యవహారం..

సికెపల్లి సబ్ రిజిస్ట్రార్ ప్రమేయం లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు..

అనిల్‌కుమార్ వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు..

**గుడిని గుడిలో లింగాన్ని.. ఆ మాటకొస్తే సర్వం మింగేసే బాపతే కొందరు ఉంటారు. అందుకు ఏమాత్రం తీసిపోని వాడే చెన్నె కొత్తపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్. ఇతన్ని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు, ముద్దుగా అవినీతి కుమార్ అని పిలుచుకుంటాయి అంటే ఇతగాడి చేతివాటం ఏ పాటిదో ఈపాటికే అర్థం అయిపోతుంది. అసలు ఏంటి ఇతని వ్యవహారం అని ఓసారి పరిశీలిస్తే..**

చెన్నెకొత్తపల్లి, మేజర్ న్యూస్

2019-20 సంవత్సరంలో సికెపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో 08 భూములను రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సస్పెండ్ అయ్యాడు. ఆ తర్వాత అధికారులను బాగా మేనేజ్ చేసుకుని రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ కార్యాలయంలో పనిచేశాడు. అధికారులను ఎలా ప్రలోభపెట్టాలో బాగా ఒంట పట్టించుకున్న ఈ అవినీతి కుమార్ కాదు.. కాదు.. అనిల్ కుమార్.

మిగతా 4లో



ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

# తక్షణమే పరిష్కరించాలి

## ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలలో జిల్లా ప్రగతి ముందంజలో ఉండాలి

- జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఎస్డీసి శిరీష, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 380 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా

మిగతా 02 ▸▸




ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై

## విచారణ జరిపి చట్టపరిధిలో

# న్యాయం చేస్తాం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 76 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భార్యా భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణ మూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



పోస్టాఫీసు ఖాతాలకు..

## సంక్షేమ పథకాలకు సంబంధం లేదు..

ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

పోస్టుఫీసు ఖాతాల పేరుతో అసత్యప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు...

08

# హంద్రీనీవా పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్





**తొందర్లోనే టెండర్లను పిలిచి పంపు హౌస్ పనులన్నింటినీ మొదలు పెడతాం**

**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనాపురం గ్రామం దగ్గర ఉన్న పంపు హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారంపరిశీలించారు. అనంతరం అధికారులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హంద్రీనీవా 11వ పంప్ హౌస్ పనులు దాదాపు 5 సంవత్సరాలుగా ఒక్క అడుగు ముందుకు వేయకుండా ఆగిపోయాయన్నారు. ఈ పంపు హౌస్ కి సంబంధించి ప్రతిపాదనలు అన్ని పాతవి ఉన్నాయని, గత ఐదేళ్లలో కనీసం ప్రతిపాదనలు తయారు వేసి వివరాలు సిద్ధం చేయలేదని, సమయం వృధా అవుతుందని ఉన్న ప్రతిపాదనలకి, పాత ధరలకే డబ్బులు విడుదల చేశామని, అదనంగా పెరిగిన తర్వాత ధరలు ఏవైతే ఉన్నాయో వాటిని రివైజ్ చేసుకుని పెట్టాలని, టెండర్ పనులు ప్రాసెస్ చేయాలని చెప్పామన్నారు. సమస్యలను పరిష్కారం చేసి ఒక్కొక్క స్టెప్ ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, అధికారులంతా వారి వారి శాఖల పరిధిలో

మిగతా 02 ▸▸

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 8 వినతులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 8 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇందులో ఇంటి స్థలాల పొజిషన్ సర్టిఫికెట్ కోసం 4, ఆర్థిక సహాయం కోసం కులవృత్తి దారుల నుండి 2 , భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి 2 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ రంగస్వామి , ఉద్యానవన శాఖ అధికారిణి మౌనిక , ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరులో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 59వ సోమవారంన కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంతో పాటు గుడి అభివృద్ధి పనులు కూడా నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు, చిన్న కుల్లాయప్ప,వంట మాస్టర్ మహేశ్వరమ్మ, బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్న న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని గుత్తి రోడ్డు జగ్జీవన్ రామ్ కాలనీ, భీమిరెడ్డి నగర్, నేసే కాలనీ, గుజరి కాలనీలకు పోవు ప్రధాన దారి మట్టి రోడ్డు ఉండడంతో వర్షం వస్తే వర్షం నీటితో నిండిపోతుండడంతో ప్రజలు తమ ఇళ్లకు చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటు కాలనీ వాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సోమవారం మున్సిపల్ కమీషనర్కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల మీద వెళ్లాలంటే పోలేని పరిస్థితి ఉందని, ఈ కాలనీలలో మురికి కాలువలు లేకపోవడంతో మురికి నీరు అంతా రోడ్డు మీదికి రావడంతో దుర్వాసన వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల కరెంటు ఫోన్లు ఉంటే ఉన్నచోట్ల స్ట్రీట్ లైట్లు లేవు ఈ విషయాలను గతంలో అధికారుల దృష్టికి తీసుకుని వచ్చిన ఇప్పటివరకు సమస్యలను మునిసిపల్ అధికారులు పరిష్కరించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున దయచేసి ఈ పేదల మీద దయ ఉంచి తమరు ఈ సమస్యల మీద వెంటనే స్పందించి పై కాలనీలలో సీసీ రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైట్లు మొదలగు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు భాష, నారాయణ, రాందాస్, గోపి పాల్గొన్నారు.

## ఉచిత డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

### బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత శిక్షణ కోసం, మిగిలిన సీట్లు భర్తీ చేయుటకు టెట్ (టిచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షల్లో అర్హత సాధించిన అనంతపురము జిల్లాకు చెందిన బి.సి., యస్.టి. ఈ డబ్ల్యూ ఎస్ క్రింద ఈ బీసీ అభ్యర్థుల కోటా నుండి డి.యస్.సి. పరీక్షల ఉచిత శిక్షణకు మరలా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ లో అడ్మిషన్ చేసుకొని తరగతులకు హాజరు కావచ్చునని ఆమె తెలిపారు. శిక్షణా కాలములో 75% హాజరు ఉన్న వారికి స్టైఫండ్ , స్టడీ మెటీరియల్ అందచేయడం జరుగుతుందని సంచాలకులు తెలిపారు

టెట్ (టిచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు టెట్ మార్కుల జాబితా, టి.సి, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆధాయ ధృవీకరణ పత్రము (తల్లిదండ్రుల వార్షిక అధాయము రూ.1,00,000 లోపు మాత్రమే), ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి జిల్లా కేంద్రంలోని పెన్నార్ భవన్ సమీపంలో ఉన్న బి.సి. స్టడీ సర్కిల్ లో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్‌నెంబర్లు 7799043773 కు సంప్రదించగలరని బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలియజేశారు.

## ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ భూషణ్

### సొంత ప్రయాణ ఖర్చులతో లబ్ధిదారుల చెంతకు..

### హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.. సీఎం, కలెక్టర్, ఎంపీడీవో, వెల్ఫేర్ అసిస్టెంట్ కు కృతజ్ఞతలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి తలుపుతట్టి పెంచిన పింఛన్ను వెంటనే అందజేయాలన్న సంకల్పాన్ని నిర్వహిస్తున్నాడు వెల్ఫేర్ అసిస్టెంట్ భూషణ్. సాక్షాత్తు ముఖ్యమంత్రి రాష్ట్రంలో పల్లె పల్లెన తానే స్వయంగా పేదవాని గడప గడపకు వెళ్లి స్వయాన ఆయన చేతుల మీదే లబ్ధిదారులకు పింఛను అందజేసి అవ్వ తాతలకు వికలాంగులకు సకాలంలో పింఛన్ అందించి వారి హృదయాలలో తను పెద్ద కొడుకుగా కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్ఫూర్తితో సత్యసాయి జిల్లా బుక్కపట్నం ఎంపీడీవో పరిధిలో ఉన్న సచివాలయంలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.భూషణ్ కుమార్ సోమవారం పలువురు లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు అందులో



భాగంగా. ఇబ్రహీం భాష అనే వ్యక్తి బత్తలపల్లి లో చికిత్స పొందుతున్నాడు తన సొంత ఖర్చులతో ఆయన దగ్గరికి వెళ్లి పింఛన్ అందజేశారు. అలాగే గూని పల్లి నివాసి అనారోగ్యసమస్య వల్ల అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్సలో ఉండడం వల్ల ఆమెకు కూడా అక్కడికే వెళ్లి అందజేశారు. అనంతపురం నగరంలో ఇద్దరికీ, పుట్టపర్తి లో ఉన్న ఒకరికి వెల్ఫేర్ అసిస్టెంట్ భూషణ్ పింఛన్ అందజేయడంతో వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్, మండల ఎంపీడీవో శ్రీనివాసులు కు ధన్యవాదాలు తెలిపారు. వారి స్ఫూర్తితో పింఛన్ అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ భూషణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హై వే విస్తరణ చేయండి మహాప్రభో అంటూ హీరేహాళ్ స్థానికులు ఆందోళన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** హీరేహాళ్ మండల కేంద్రంలోని నేషనల్ హైవే విస్తరణను పెంచాలని, రోడ్డుపై బైఠాయించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు స్థానికులు. వివరాలకు వెళితే హీరేహాళ్ మండల కేంద్రం నుంచి ఫ్లై ఓవర్, నేషనల్ హైవే విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణ ఇంకా పెంచాలని స్థానికులు ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలో స్థానికులకు, హైవే అధికారులకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ తరుణంలో స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కలగజేసుకుని ఇరువురుకు సర్ది చెప్పి ఆందోళనను విరిమించారు. రోడ్డు విస్తర పనులు పెంచకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్థానికులు హెచ్చరించారు.

### ఎమ్మెల్యే సమక్షంలో

## గుంతకల్లు రూరల్ ఖాజీ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు రూరల్ కు సంబంధించిన గ్రామాలలో ముస్లింలకు నమాజులు, పెళ్లిళ్లు, మరణించిన వారికి ఖననం చేయడానికి ఖాజీలు తోడ్పడతారు. రూరల్ ప్రాంతా నికి ఖాజీ లేనందున గుంతకల్లు పట్టణానికి చెందిన సయ్యద్ రియాజ్ భాషా ఖాద్రి (చిప్పగిరి సత్తార్ హాది భాగ్దది, భంభం స్వామి పీఠాధిపతులు) ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుంతకల్లు ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామికి శాలువాలతో, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ బి.ఎస్ కృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, పూలా రమణ, తలారి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

## తక్షణమే పరిష్కరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలపై నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత శనివారం మొట్టమొదటిసారిగా జిల్లాకు రావడం జరిగిందని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేమకల్లులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సమయంలో పెన్షన్ ఇప్పటివరకు ఎంత పూర్తయింది అని అడిగారని, అప్పటికే జిల్లాలో 94 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ విషయాన్ని సభలో సైతం తెలియజేశారని, రాష్ట్రంలో అనంతపురం జిల్లా నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారన్నారు. పెన్షన్ల పంపిణీలో బాగా పనిచేసిన డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్యను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆయా శాఖల జిల్లా అధికారుల మధ్య మంచి సమన్వయం ఉందని, భవిష్యత్తులో నిర్వహించే ఏ కార్యక్రమానికైనా ప్రణాళిక అనేది ముఖ్యమన్నారు. ఇందుకోసం జిల్లా అధికారుల టీం జిల్లా అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా రిజిస్ట్రర్ భార్గవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బుగ్గ సంగాల గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ సంగ మేశ్వర స్వామి వారి హుండీలు తెరిచి లెక్కింపు సోమవారం చేయగా నగదు రూ.1,30,697లు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలి పారు. ఈ సందర్భంగా వారు వివరాలు తెలుపు తూ అన్నదాన హుండీ ద్వారా రూ.11396లు. (ఈ మొత్తము తేది.16.05.2024 నుండి తేది.02.12.2024 వరకు) అనగా 6 నెలలకు ఈ హుండీ లెక్కింపు మొత్తం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమములో కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీ చేసిన సర్క్యులర్ ఉత్తర్వుల అనుసరించి ఉండబండ వీరభద్ర స్వామి వారి ఆలయం కార్య నిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి అధ్వర్యంలో లెక్కించడం జరిగినది. ఈ కార్యక్రమములో అనంత గ్రామీణ బ్యాంకు అధికారి, గ్రామ పెద్దలు జయరామిరెడ్డి, పెద్దలాల్ రెడ్డి, తిమ్మరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లింగన్న, రామాంజినేయులు, అర్చకులు మంజునాథ స్వామి, సంపత్ స్వామి ,గ్రామస్థులు అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

▸▸ మొదటి పేజీ తరువాయి



ఉన్న సమస్యలను అవగాహనకు రావడం జరిగిందని, తొందర్లోనే టెండర్లను పిలిచి ఈ పనులన్నింటినీ మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్, సిఈ నాగరాజు, ఈఈ శ్రీనివాస్ నాయక్, పంప్ హౌస్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఇలు రమణ, చంద్రశేఖర్ ఏఈలు సుధాకర్, సర్ఫరాజ్, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ చిన్న గౌస్, ఎస్సైలు జనార్దన్ నాయుడు, మురారి, నాగస్వామి, శివ మండల తహసిల్దార్ షర్మిల, ఎంపిడిఓ లక్ష్మీనారా యణ, ఏవో పృథ్వీ సాగర్, ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ అప్డేషన్‌లో సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలి : మంత్రి పయ్యావుల కేశవ్

### కోనాపురం గ్రామ పొలాల్లోకి వెళ్లి కూలీల సమస్యను తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అపార్ అప్డేషన్ లో సమస్యలు రాకుండా చూడాలని, ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. సోమవారం బెలుగుప్ప మండలం కోనాపురం గ్రామ సమీపంలో పొలాలలో పని చేస్తున్న కూలీలతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పొలాల్లోకి వెళ్లి కూలీల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మీకు ఎంత కూలి వస్తుంది ఎక్కడ నుంచి వస్తున్నారు అంటూ పలు వివరాలను ఆరా తీశారు. విద్యార్థుల అపార్ అప్డేషన్ కు సంబంధించి ఆధార్ జనరేషన్లో నోటరీ అడుగుతున్నారని, ఇందుకు 800వరకు వరకు ఖర్చు అవుతుందని, చాలా ఇబ్బందులు పడుతున్నామని కూలీలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. విఐఏఎస్, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబులతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బెలుగుప్ప నుంచి కళ్యాణదుర్గంకు వెళ్లి రావడానికి, చార్జీలు, ఫీజులు, నోటరీ చేయించేందుకు, ఆధార్ సర్వీస్ సెంటర్ లో డబ్బులు చెల్లించేందుకు, ఖర్చులు కలిపి దాదాపు రెండు, మూడు వేల రూపాయల వరకు అవుతోందని, 30, 35శాతం విద్యార్థులు నేమ్ చేంజ్, డేట్ అఫ్ బర్త్, తదితర వివరాల మార్పు చేసుకోవాల్సి ఉందని, అందుకు నోటరైజ్ అఫిడవిట్ అడుగుతున్నారని, నేను దారిలో పోతూ పొలంలోకి వెళ్లి విజిట్ చేస్తే కూలీలు చెప్పిన బాధలు ఇవి అని తెలిపారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలన్నారు. ఆధార్ సెంటర్ లతో మాట్లాడుకుని స్థానికంగా సమస్యకు పరిష్కారం చేయాలని, డివిజన్లో ఎలాంటి సమస్యలు రానీయకుండా చూసుకోవాలన్నారు. సచివాల యానికి మార్చగలిగితే సగం బరువు తగ్గిపోతుందని, అపార్ సమస్యకు రెండు రోజుల్లోపు త్వరితగతిన పరిష్కారం చూపించాలని సూచించారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థలో సేఫ్ ఇండియా






**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఆది మూర్తినగర్ 9వ బ్రాంచిలో సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి హాజరై జెండా ఊపి విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. కొంతమంది విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలియచేస్తూ ప్లకార్డ్స్ ను ప్రదర్శించారు. నిత్యము మనము ఎన్నో రోడ్డు ప్రమాదాలకు గురి అవుతుంటాం. ఇవి జరగకుండా ఉండాలంటే మనము ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి. అంటే మనము రోడ్డు మీద వెళ్ళేటప్పుడు నియమిత వేగంతో వెళ్లడం హెల్మెట్ వాడటం కార్స్ లో అయితే సీట్ బెల్ట్ ధరించడం ట్రాఫిక్ సింగ్నల్స్ పాటించడం మొదలైన అనేక విషయాలను తెలియ చేసారు. స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని జరుపుకుంటామని తెలియ చేసారు.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, జోనల్ కో-ఆర్డినేటర్ తిరుమలేశ్వర్ రెడ్డి, డీన్ గంగాధర్, ప్రైమరీ ఇంచార్జి దీప, ప్రీ-ప్రైమరీ ఇంచార్జి బత్తులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ఆర్థిక సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు.అనంతపురం లోని మంత్రి స్వగృహం లో తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు లబ్ధి దారుకు మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధిని చెక్కు రూపంలో సోమవారం ఆయన పంపిణీ చేశారు.నియోజకవర్గం లోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన కురువ పెద్ద వన్నక్కకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1,14,882లు చొప్పున ఆర్థిక సహాయం మంజూరైంది.సంబంధిత చెక్కును బాధితురాలుకు అందించిన పయ్యావుల శ్రీనివాసులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం మంజూరుకు కృషి చేసిన మంత్రి పయ్యావుల కేశవ్,సోదరులు పయ్యావుల శ్రీనివాసులుకు బాధితులు ధన్యవా దములు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఋణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఛాబాల మాజీ సర్పంచ్ సి. ఏర్రిస్వామి,తెలుగు యువత అధ్యక్షులు చల్లా అనంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు జె. లింగమూర్తి, కురువ గోపాల్, కురువ మహేష్, కురువ వన్నూరు. కురువ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ద్వారా బహు వార్షిక పశుగ్రాసానికి దరఖాస్తు చేసుకోండి

### - పశు సంవర్ధక శాఖ డా.శ్వేత



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల, 20 సెంట్లు, 30 సెంట్లు, 40 సెంట్లు, 50 సెంట్ల వరకు గరిష్టంగా ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఉపాధి హామీ నిధుల ద్వారా ఒక సంవత్సరం పాటు బహు వార్షిక పశుగ్రాసాన్ని పెంచుకోవడానికి కూలీల వేతనాలు ఖర్చుల కోసం, మెటీరియల్ ఖర్చులు కోసం స్టేజ్ ను బట్టి నిర్వహణ ఖర్చులకోసం ప్రభుత్వం నగదును చెల్లిస్తుందని పశువులు ఉండి ఆసక్తి గల రైతులు చోళసముద్రం పశు వైద్యశాల పరిధిలోనే గ్రామాల రైతులు బహు వార్షిక పశుగ్రాసానికి దరఖాస్తు చేసుకోవచ్చని మరిన్ని పూర్తి వివరాలకు పశు వైద్య అధికారిని డాక్టర్ శ్వేతాను సంప్రదించవచ్చు. పశుగ్రాసాన్ని పెంచుకోవడానికి ఆసక్తి గల రైతులు అప్లికేషన్ ఫారం, జాబ్ కార్డ్ జిరాక్స్, పొలం వన్ బి అడంగల్ జిరాక్స్, బ్యాంకుపాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో దరఖాస్తు చేసుకోవచ్చు.

## అధికారులతో సమావేశమైన తహాశీల్దార్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో సోమవారం తాసిల్దార్ అనిల్‌కుమార్ అధ్యక్షతన వీఆర్వోలు, సిబ్బందితో సమావేశమై వివిధ మండలంలో జరిగే వివిధ పనులపై ఆరా తీశారు. అంతే కాకుండా పొజిషన్ సర్టిఫికెట్, మన ఇల్లు మన గౌరవం పై ఆరా తీసినట్లు తాసిల్దార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో లలిత సహస్ర నామాలు, శివపురాణం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ దేవాలయం నందు కార్తీకమాసము నెల రోజులు విశ్రాంతి ఉపాధ్యాయురాలు అనంతమ్మ ఆధ్వర్యంలో భక్త భజన మండలి, మరికొంతమంది మహిళలు శ్రీ లలిత సహస్రనామాలు, శివపురాణం కార్తీక మాసం అంతయు పారాయణం చేయడం జరిగింది, చివరి రోజు ఆదివారం అనంతమ్మ టీచర్ ను స్థానిక భజన మండలి, మహిళల భక్తులు పాల్గొని శాలువాతో సన్మానించారు. ఈ పారాయణం సమస్త ప్రాణికోటి లోక కళ్యాణార్థం కొరకు చేయడం జరిగింది. సర్వేజనా సుఖినోభవంతు లోక సమస్త సుఖినోభవంతు పూజా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ టీచర్ అనంతమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధిలోకి ఆంధ్రప్రదేశ్

### - ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వము ఆంధ్రప్ర దేశ్లో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చెందుతుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆయన ఆయన కనేకల్లు మండల పరిధి లోని బెనకల్ గ్రామం నందు సోమవారం జల జీవన వాటర్ ప్లాంట్ ను రాయదుర్గం ఎమ్మెల్యే కాల శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు సేవించాలని అన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా ఏ గ్రామాల్లో చూసినా ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో గుంతలమ్మయమైన రోడ్లను కుటుంబ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ రాయదుర్గం ఇన్చార్జి మంజునాథ గౌడ, కన్వీనర్ లాలెప్ప, గోపులాపురం బసవరాజు, ఆది, సుదర్శన్, ఆనందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతికి కారకులపై కేసు నమోదు

### - కూడేరు సిఐ రాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని, చోళ సముద్రం గ్రామానికి చెందిన కురుబ శివ విద్యుత్ ట్రాన్స్ఫారంపై ఫీజు లేస్తూ కరెంట్ షాక్ గురై మృతి చెందాడు. దీంతో మృతుడు బంధువులు కుటుంబ సభ్యులు శవంతో మృతికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు నిరసన దిగారు. చోళ సముద్రం గ్రామానికి చెందిన నాప నాగరాజు తోటలో ట్రాన్స్ఫార్మర్ లో ఫీజులు పోవడంతో కురుబ శివతో ఫీజులు వేయించడానికి వెళ్లారు. ఫీజులు వేస్తున్న సమయంలో కరెంట్ సరఫరా కావడంతో షాక్ గురైన శివ తీవ్ర గా గాయాల కావడంతో వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. దాదాపు నెల రోజులపాటు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య ఆశ తో పాటు ఆరు నెలలు చిన్నారి ఉండటంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు నాప నాగరాజు ఇంటి వద్ద శవంతో నిరసనగ దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితులతో చర్చించి మృతికి కారణమైన నాప నాగరాజు పై కేసు నమోదు చేసినట్లు,సి ఐ రాజు విలేకరులకు తెలియజేశారు.

## చిన్నారి తనుశ్రీకి రూ.30వేలు ఆర్థిక సహాయం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కొట్టుకూరు గ్రామపంచాయతీ నందు మినీ అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తూ మరణించిన ఈశ్వరమ్మ కూతురు చిన్నారి తనుశ్రీకి మండలంలో పనిచేస్తున్న మినీ అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కలిసి రూ.30వేలు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నందు ఫిక్స్ డిపాజిట్ చేసి, సోమవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ద్వారా చిన్నారి తనుశ్రీకి అందజేశారు. తనుశ్రీ బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని మంత్రిని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మినీ కార్యకర్తలు శ్యామల, పారిజాత, లక్ష్మీకాంతమ్మ, భూలక్ష్మి, రామంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణ లక్ష్యంగా తాడిపత్రి రూరల్ పరిధిలో సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ రామకృష్ణుడు ఆదేశాల మేరకు ఆటోలను, మరియు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను సీఐ శివ గంగాధర్ రెడ్డి వాహన దారులకు తెలియజేశారు.

## స్కాలర్‌షిప్‌ల కోసం చెక్కులు అందజేత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల 1970 వ సంవత్సరం మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన పూర్వ విద్యార్థి సర్వా శ్రీరామ చంద్ర జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల లో ప్రతిభావంతులైన విద్యార్థులు (ఇద్దరికి ఒక అబ్బాయి ఒక అమ్మాయికి) మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో 2024 సంవత్సరం లో చేరిన వారికీ స్కాలర్ షిప్ వచ్చే విధంగా రూ.రెండు లక్షలు) చెక్కును ఉపకుల పతి చేతుల మీదుగా అందించారు. ఈ స్కాలర్ షిప్ జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు సోషియో ఎకనామిక్ స్కాలర్షిప్ హోల్డర్స్‌కి అదనంగా ప్రతిభకు గుర్తింపుగా ఇస్తున్నామన్నారు. అలాగే కొప్పుర్తి విజయ భాస్కర్ (హెచ్‌ఎంటి విశ్రాంత అసిస్టెంట్ జనరల్ మేనేజర్) రూ.3 లక్షల చెక్కును సర్వా శ్రీరామ చంద్రమూర్తి దంపతుల ద్వారా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు సమక్షంలో చెక్కులను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి కి అందజేశారు. ఈ స్కాలర్ షిప్ కుడా పైన తెలిపిన విధంగా సిఎస్ఈ విభాగానికి చెందిన ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలకు ఇచ్చే విధంగా సోషియో ఎకనామిక్ స్కాలర్షిప్ హోల్డర్స్‌కి అదనంగా ప్రతిభకు గుర్తింపు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆచార్య పి. సుజాత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, మాజీఆచార్యులు వి.శంకర్ పాల్గొన్నారు.

## ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీరు విడుదల



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పెద్దపప్పూరు మండల పరిధిలోని ముచ్చుకోట లోని రిజర్వాయర్ కు హెచ్. ఎల్. సి కాలువ నీటిని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేయడంతో ముచ్చుకోట గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇరిగేషన్ అధికారులకు పాల్గొన్నారు.

## వడ్డెర్ల సమస్యలకు కృషి చేస్తా..

**తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు..**

**వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే వెంకటేశులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలో నెలకొన్న వడ్డెర కులస్తుల సమస్యలకు తనవంతు కృషి చేస్తాన ని వడ్డెర సంఘం ఉమ్మ డి అనంతపు రం జిల్లా అధ్యక్షులు కుంచపు వడ్డే వెంకటేశులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని వడ్డెర సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. ఆదివారం రోజు తనకు పదవి బాధ్యత అప్పగించిన శుభ సందర్భంగా అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వడ్డెర్ల సమస్యలపై ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని, అలాగే వడ్డెర్లకు ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకునే విధంగా ఉంటానని తెలిపారు. అలాగే ప్రభుత్వం ద్వారా అమలయ్యే పథకాల్లో వడ్డెర్లకు కేటాయించిన పథకాలను అందరికీ అందే విధంగా చూస్తానని తెలిపారు. అలాగే వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని, వడ్డెర్ల లను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, కొండ క్వారీలలో రాయితీ కల్పించాలని, వడ్డెర్లకు 50 ఏళ్లకే పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, ప్రమాదవశాస్తూ మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 25లక్షలు అందజేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి, నగర అధ్యక్షుడు మల్లికార్జున, కొట్టాలపల్లి సుధాకర్, అక్కంపల్లి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్**

- 7 న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
- పోస్టర్లను, కార్ ఫ్లాగ్స్, స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్



**అనంతపురము మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవం ను విజయవంతం చేయాలని అలాగే మన దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా ఉండాలని, చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ రెవెన్యూభవన్ లో జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సాయిధదళాల పతాకత్సవంను పురస్కరించుకొని రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్, పోస్టర్స్ , కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న, డిఆర్ఓ మాలోల, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప , పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు జిల్లా అధికారుల సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సాయుధ దళాల లో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలువిరాళాలుఅందించవలసిందిగా కోరారు. మన దేశ సాయుధ దళాలు యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను దృఢ సంకల్పము మరియు ఏకాగ్రతతో దేశసేవ చేస్తున్నారని, మాతృదేశం కొరకు అసువులు బాసిన వీర సైనికులు వారి వితంతువులు, కుటుంబ సభ్యుల పై దేశ ప్రజల బాధ్యతను ఈ పతాక దినోత్సవం గుర్తు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్మీ, వైమానిక, నౌకాదళములకు చెందిన సైనికులు అహర్నిశలు దేశం సరిహద్దుల ద్వారా శత్రువులు మాతృభూమిలోకి చొరబడకుండా భూభాగాన్ని గగన తలాన్ని సముద్రతీరాలపై ఎంతో అప్రమత్తంగా ఉండి కాపాడుతున్నారని తెలిపారు. ఎంతోధైర్యముతో మాతృభూమి కై తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు భారతదేశ ప్రజలందరూ నివాళులు అర్పించే దినం సాయుధ దళాల దినోత్సవం అని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా దేశంలో ఆయా ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యా సంభవించే వరదలు, భూకంపాలు, తుఫానులు వాటిలిన ప్పుడు మరణానికి సైతంవెనకాడకుండా సైనిక దళాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలు దేశప్రజల మన్ననలను, అభిమానాన్ని చూర గొంటున్నాయని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దేశ సేవలో భాగంగా సైనిక దళాలు చేస్తున్న సేవలుఅభినందనీయం, చిరస్మరణీయం అని కలెక్టర్ అభివర్ణించారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులు మరియు యుద్ధ సమయంలో మరణించిన వారి వారసుల సంక్షేమం కొరకు జిల్లాలోని ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హుండీ ద్వారా ప్రజల నుండి విరాళాలను సేకరించి స్టిక్కర్లను, కార్ ఫ్లాగ్స్ ఆయా ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయమును విరాళముగా స్వీకరించబడుతుందని కలెక్టర్ తెలిపారు. విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్‌బిఐ ఖాతా నెం.620769 56433 ఐఎఫ్ఎస్‌సి. కోడ్. ఎస్బిఐఎన్ 0021438 ద్వారా కూడా అందించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## సికె పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతిల్ కుమార్..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో తిరిగి సికేపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ గూటికి చేరుకున్నాడు. ఇక అంతే సంగతులు అప్పటినుంచి అడ్డు అదుపు లేకుండా చెలరేగిపోతున్నాడు. చెన్నె కొత్తపల్లి సబ్ రిజిస్ట్రార్‌కు కూడా తెలియకుండా కొన్ని వ్యవహారాలు నడిపాడు అంటే ఇతను ఎంతటి ఘనుడో తెలిసిపోతుంది.

### ఎనీ డెస్క్ అసలు పాత్రధారి ఇతగాడే..

రిజిస్ట్రేషన్ శాఖలో మరో కొత్త కుంభకోణంగా వెలుగు చూసిన ఎనీ డెస్క్ అసలు పాత్రధారి ఈ అనిల్ కుమార్ అని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు కోడైకూ స్తున్నాయి. హిందూపురం చిలమత్తూరు లకు లాగిన్ పంపి కొన్ని సందర్భాల్లో కార్యాలయ సిబ్బందిని సైతం ఇబ్బంది పెట్టి సబ్‌రిజిస్ట్రార్ ప్రమేయం లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశాడన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.





Disclaimer:
1. This Report is for Information only.
2. Boundaries, Extent and Build up are not used in electronic search, they are meant for registering officers for selecting or deselecting for the search result.
3. The encumbrances shown in the eEC are those discovered with reference to the description of properties furnished by the applicants at the time of Registration.
4. All efforts are made for accuracy of data. However in case of any conflict, original data shall prevail.

### 08 ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లో దిట్ట..
### హాట్ టాపిక్‌గా దాదులూరు రిజిస్ట్రేషన్..



జీరో ఎయిట్ భూముల రిజిస్ట్రేషన్‌లో చెయ్యి తిరిగిన దిట్టగా అనిల్ కుమార్ కు రిజిస్ట్రేషన్ శాఖలో పేరు ఉంది. ఒకసారి ఇదే వ్యవహారంలో అయినప్పటికీ ఆయనలో ఏమాత్రం మార్పు లేదని రుజువు చేసుకుంటున్నాడు. 353 కనగానపల్లి 08 ల్యాండ్, 115/6 ముత్తు కుంట 08 ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేశాడు. సర్వేనెంబర్ 373. 1ఏ 2.50 సెంట్లు దాదులూరు, 559, 560 నాగసముద్రంలో 2.50 ఎకరాలు ఇలా మొత్తం 08 భూములు రిజిస్ట్రేషన్ చేసినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

### అనిల్ కుమార్ వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలున్నా చోద్యం చూస్తున్న అధికారులు..

నిబంధనలకు విరుద్ధంగా 08 భూములను రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సస్పెండ్ అయినప్పటికీ తీరుమారని అనిల్ కుమార్ వ్యవహార శైలిపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నా.. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు చేష్టలుడికి చూస్తుండడం వెనుక ఆంతర్యం అంతు పట్టడం లేదు. సికేపల్లి సబ్ రిజిస్ట్రార్ కూడా లెక్కచేయకుండా కార్యాలయ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ సీనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## కమిషనర్.. వెరీ గుడ్ జాబ్

**- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వి**

**-మరోసారి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** వెరీ గుడ్ జాబ్ కమిషనర్ అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. అలాగే తాడిపత్రి మున్సిపాలిటీ లో మొత్తం పెన్షన్లు 9,750 ఉండగా9,673 పెన్షన్లు పంపిణీ చేసి 99.27% శాతం సాధించి మరోసారి జిల్లాలో కమిషనర్ సబ్బి శివరామకృష్ణ మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వి సోమవారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ కి ప్రశంసపత్రా%శీ% తో సత్కరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో తాడిపత్రి మున్సిపాలిటీ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో



మరోసారి మొదటి స్థానం లో నిలిచినందుకు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ విజయం వెనుక మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయడమే అన్నారు. తనకు అందిన ప్రశంస పత్రాన్ని ప్రతి ఒక్కరికి అంకితం అన్నారు. అలాగే పట్టణాభివృద్ధి సాధన కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే సాధించడానికి సులువు అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి మున్సిపాలిటీ ని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లాలోని మొదటి స్థానం నిలిపిన కమిషనర్ సబ్బి శివరామకృష్ణ కి,మునిసిపల్ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో నైపుణ్య అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయండి

## – కేంద్రమంత్రికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి



**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు నైపుణ్య అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని సోమవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కలసి విజ్ఞప్తి చేశారు. ఎంపీ అంబి కా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో నైపుణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని,అనేక మంది నిరుద్యోగులకు నైపుణ్య అభివృద్ధి సంస్థల ద్వారా ఉపాధి కల్పించాలని, జిల్లాలో సూర్యరశ్మిని ఉపయోగించుకొని స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉపయోగించుకోవాలని వాటికి కావాల్సిన నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.మంత్రి స్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో శిక్షణ అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండల కేంద్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ శాశ్వత సభ్యత్వంను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని,ఆన్ లైన్ లో రూ.1,00,000 లు చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం ను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రీ ప్రైమరీ స్కూలు చిన్నారులతో మమేకమైన ఎస్పీ

## – ఆప్యాయంగా అక్కున చేర్చుకుని కాసేపు ముచ్చటించారు

## – చిన్నారుల వచ్చి రాని మాటలకు, చేష్టలకు మంత్రముగ్ధుడయ్యారు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గత నెలలో నిర్వహించిన చిల్డ్రెన్స్ డే విజయవంతమయ్యిందని... ఆ రోజున ఎస్పీ దంపతులు చూపిన చొరవ, కార్యక్రమం నిర్వహణపై కృతజ్ఞతలు తెలియజేయడానికి జిల్లా పోలీసు కార్యాలయం కు స్కూలు చిన్నారులు వచ్చారు. ఎస్పీ కి గులాబీలు అందజేసి పిల్లలు థ్యాంక్స్ చెప్పడంతో ఎస్పీ ఆనందానికీ అవధుల్లేకుండా పోయాయి. ఎస్పీ కాసేపు హోదా మరిచారు. పిల్లలతో జత కలిశారు. వాళ్లతో లీనమయ్యారు. ఆశీస్సులు అందజేశారు.

# జిల్లా వ్యాప్తంగా "ఫేస్ వాష్ అండ్ గో"

## – రోడ్డు ప్రమాదాల నియంత్రణ ధ్యేయం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా "ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము నుండి ఉదయం వరకు పోలీసులు మరియు ఆయా టోల్ ప్లాజా సిబ్బంది వాహనాల డ్రైవర్లకు "ఫేస్ వాష్ అండ్ గో " చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ ధ్యేయంగా.... జిల్లా పరిధిలోని ప్రతి టోల్ గేట్ దగ్గర ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాలను నిలిపి డ్రైవర్లను ముఖం కడుక్కోవాలని, కొంచెం టీ తాగమని తెలియజేశారు.

# ఘనంగా హెచ్ఆర్‌సిసి డివిజన్ వర్కింగ్ చైర్మన్ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం దేవాంగం శంకరప్ప హెచ్ఆర్‌సిసి డివిజన్ వర్కింగ్ చైర్మన్ జన్మదిన శుభ సందర్భంగా పట్టణంలో శ్రీ సరస్వతీ విద్యా మందిరము నందు 200మంది విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసి విద్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం సమితి అధ్యక్షులు రత్నయ్య, విద్యాలయం కార్యదర్శి జయ ప్రకాష్, హెచ్ఆర్సీసీ హిందూపురం డివిజన్ చైర్మన్ నందకుమార్, కార్యదర్శి శివన్న హెచ్ఆర్టిసి మెంబర్ మోత్కుపల్లి నాగరాజు, ముని రంగప్ప, రమేష్, అధ్యాయ బృందం హెచ్ఆర్‌సిసి వర్కింగ్ చైర్మన్ దేవాంగం శంకరప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు హంద్రీనీవా ద్వారా సాగునీరు అందిస్తాం

## – మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా అన్ని చెరువులకు నీటిని అందిస్తాం

## – ఇంజనీర్ల సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర, మేజర్ న్యూస్ :**నియోజక వర్గం లోని అన్ని చెరువులకు హంద్రీనీవా కాలువల ధ్వారా నీరు నింపుతామని స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణం లోని ఆర్ , బి వసతి గృహం లో ఏర్పాటు చేసిన ఇంజనీర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ, నియోజకవర్గం లోని అన్ని చెరువులకు హంద్రీ నీవా జలాలను బ్రాంచ్ కేనాల్ ధ్వారా తరలించి, నియోజక వర్గ రైతులకు సాగునీరు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. .అదే విధంగా మడకశిర బ్రాంచ్ కెనాల్ లో ఉన్న కంపచెట్లను తొలగించి, కాలువలను పటిష్టం చేసి హంద్రినీవా నీటిని నియోజకవర్గంలోని అన్ని చెరువులకు తరలించాలని ఇంజనీర్లకు వారు దిశనిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు, పాల్గొన్నారు.

# ఎన్‌టిఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా శివశంకర్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవలంతాండ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శివ శంకర్ ను నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, హైమారావులు మంగళగిరి ప్రధాన కార్యాలయంలో నియామకం జరిగినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతలపై అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రమాణాల నిర్వహణలో ఎం అగ్రహారం పనితీరు భేష్



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలంలో ని ఆగ్రహారం ఆయుష్మాన్ ఆరోగ్యం సోమవారం నాడు వైద్యులు గోవర్ధన్ నాయుడు హరిత ఆధ్వర్యంలో సెంటర్ ను తనిఖీ చేశారు . ఈ కార్య క్రమం కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో వైద్యులు మదర్ అండ్ చైల్డ్ సర్వీసెస్ వ్యాధి నిరోధక టీకాల సర్వీసెస్ గా దీర్ఘ కాలిక జబ్బులతో బాధపడు తున్న వారికి మందులు ఇచ్చి వీరి సిబ్బంది సర్వీసెస్ మరియు కీటక జనిత వ్యాధులు మరియు ఇతర సర్వీసులు ఇచ్చే పందులు మరియు సిబ్బంది పనితీరు చాలా బాగుందని ఎన్ క్యూ ఏ ఎస్ వారు 90 శాతం గ్రేడింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామ్కుమార్ హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్ లక్ష్మీ పావని ఆశా కార్యకర్తలు రామలక్ష్మి నారాయణమ్మ పాల్గొనడం జరిగింది

# పెండింగ్ జీతాలు వెంటనే జమ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థలో కోవిడ్ ,మలేరియా గార్బేజ్, క్లాప్ ఆటో జీతాలను వెంటనే జమ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, హెల్త్ ఆఫీసర్ లను మున్సిపల్ ఎస్సీ వర్కర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్, నవంబర్ నెలల జీతాలు జమకానందున రేపటి రోజున పనులు ఆపుతామని కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపాల్, జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు,ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు, కోశాధికారి ఎం ఓబులేష్ వెంకట నరసయ్య ,ఈశ్వరయ్య, టిసి. ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.



# అక్రమ పింఛన్లు తొలగించండి

## – ప్రజా సమస్య పరిష్కార వేదికలో వినతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమాని పల్లి, బొంతలపల్లి తదితర గ్రామాల్లో గత ప్రభుత్వంలో అనహర్హులకు పింఛన్లు అందించారని వాటిని వెంటనే తొలగించాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఎంపీడీవో పూల రెడ్డప్ప కు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసి మాట్లాడుతూ గతంలో అధిక ఆదాయం కలిగి అనర్హులైన వారికి, కుటుంబంలో ఉద్యోగాలు చేస్తున్న వారికి పింఛన్లు పొందుతున్నారని వాటిని వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ శివన్న, సిఐటియు నాయకులు వేమన్న, రైతు సంఘం నాయకులు వివి రమణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 7న జరగబోయే మెగా పేరెంట్స్ సమావేశాన్ని జయప్రదంచేయండి : ఎంఈఓ



రొళ్ల మండలం న్యూస్:ఈనెల ఏడవ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలలలో జరగబోయే మెగా పేరెంట్ సమావేశాన్ని ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ సూచించారు మండలంలోని అనపనపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు సందర్శనలో భాగంగా విద్యార్థుల , ఉపాధ్యాయుల అటెండెన్స్ లను పరిశీలించి అనంతరం మెగా తల్లిదండ్రుల సమావేశ ఆహ్వాన పత్రికలను విద్యార్థుల చేత రేపటిలోగా చేరవేయాలని ఈ కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఉపాధ్యాయులతో చర్చించిన ఎంఈఓ శ్రీధర్.

# వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండండి

## మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్

గార్లదిన్నె మేజర్ న్యూస్ : రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలం లో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం వుందని వరి రైతులు ముందు జాగ్రత్త చర్యలు తేసుకోవాలి తెలిపారు.మండలంలో మొత్తం 4305 ఎకరాల లో వరి పంటను సాగు చేసారు ఇప్పటి వరకు 1663 ఎకరాల లో వరి పంటను కోత చేసారు, ఇంకా 2642 ఎకరాలు వరి పంటను కోత చేయలేదు. భారీ వర్షపాతం లేదా తుఫాన్లను అంచనా వేసిన వెంటనే 80% పక్వానికి వచ్చిన పంటలను వెంటనే కోయడం వలన నష్టాన్ని తగ్గించడానికి వీలవుతుందని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు.



# ఓ వైపు ప్రజా సమస్యలు..మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**-కొత్తగాదిగకుంటలో సి.సి.రోడ్ల పరిశీలన, టీడీపీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**రామగిరి మేజర్ న్యూస్:** ఓ వైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ఇంకో వైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సోమవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బిజీ బిజీగా గడిపారు. కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాలలో భాగంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో కురుబ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతి కళశాల ప్రదర్శనలో పరిటాల సునీత పాల్గొన్నారు. 36కుటుంబాల కురుబలకు కంభళ్ళు పంపిణీ చేశారు అనంతరం.. గ్రామంలో యల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత నియోజకర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలను పార్టీ నాయకులను సునీత కలిశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ప్రధానంగా భూ సమస్యలే ఎక్కువగా సునీత దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలు ఇతరత్రా వాటిని ఎమ్మెల్యే సునీతకు తెలుపగా.. ఆమె అన్నింటినీ ఓపిగ్గా విన్నారు. సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ లో మాట్లాడి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపించారు. మరోవైపు రామగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యే సునీతను కలిశారు. వారి పాఠశాలల్లో ఈనెల 7వ తేదిన జరిగే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.

### సభ్యత్వ నమోదులో మరింత వేగం పెంచండి..

రామగిరి మండలం కొత్తగాదిగకుంటలో జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి ప్రజలకు సభ్యత్వ నమోదు వలన కల్గే ప్రయోజనాలను వివరించారు. చాలా మందికి దీనిపై అవగాహన లేక సభ్యత్వ నమోదు చేయించుకోవడం లేదన్నారు. కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో అందరికీ దీని వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. సభ్యత్వ నమోదులో రామగిరి ఐదవ స్థానంలో ఉందని.. మీరు మొదటి స్థానంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. మరోవైపు గ్రామంలో 56లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని.. నాణ్యత లేకపోతే బిల్లులు మంజూరు కావని స్పష్టం చేశారు.

## కార్యకర్తలకు భరోసా కల్పించిన మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు వివిధ రకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి మంత్రి సవితమ్మ భరోసా కల్పించి ధైర్యం నింపారు. ముందుగా చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా తెలుగు యువత అధ్యక్షుడు కోతుల ప్రసాద్ గత నెల క్రితం ప్రమాదవశాత్తు బైక్లో పడి చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కార్యకర్త నరసింహమూర్తి షుగర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ నిమిత్తం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించి భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవితోత్సవ వేడుకలో రచయితకు ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం పోలో ఫంక్షన్ హాల్ లో జరిగిన కవితోత్సవ వేడుకలో గోరంట్ల మండలానికి చెందిన రచయిత నరెద్దుల రాజారెడ్డిని సన్మానించి మెమెంటో మరియు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. జాబిలి చాంద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం చేనేతల జీవన సరళి గురించి మరియు వృద్ధాప్యంలో కన్నవారిని అశ్రద్ధ చేస్తూ రోడ్డు మీద వదిలేసి వెళుతున్న తీరును, అనాథ ఆశ్రమాల్లో నివసిస్తున్న వృద్ధాప్యం గురించి రాసిన కవిత్వానికి గాను ఈ ప్రశంసా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డైరెక్టర్ సి హెచ్ రజిత మరియు సభాధ్యక్షులు జాబిలి చాంద్ బాషా చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగు వెలుగు సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి కవులు పాల్గొన్నారు.

### అయ్యప్ప
## సన్నిధిలో మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్నో నియమ నిబంధనలతో 40 రోజులు అయ్యప్ప స్వాములు చేసే దీక్ష ఎంతో పవిత్రమైనదని, అయ్యప్ప సన్నిధిలో గంగ పూజకు హజరవడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శివానగర్ లో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం గంగ పూజ నిర్వహించారు. అయ్యప్ప మాలధరణ ధరించిన స్వాములు, ఈ గంగ పూజకు ముఖ్య అతిథిగ బీసి సంక్షేమం చేనేత జౌళీ శాఖా మంత్రి సవితమ్మ హజరయ్యారు. స్వామి వారి దర్శనం చేసుకుని ఆమె మాట్లాడూతు ఎంతో అకుంఠిత దీక్షతో, కఠినమైన నియమ నిబంధనలు పాటిస్తు, ఆ అయ్యప్ప సన్నిధిలో మీరు చేసే భజనలు ఎంతో పవిత్రమైనవని, గంగ పూజలో నేను భాగస్వామినైనందుకు చాలా ఆనందంగ ఉందన్నారు. గురు స్వాములు జయచంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి లు మంత్రి సవితను సాదరంగ ఆహ్వానించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మంత్రికి సన్మానం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర, కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, చల్లాపల్లి రామకృష్ణ, మాజి ఎంపీపీ వెంకటేష్, రైతు సంఘం నాయకులు హరికృష్ణ యాదవ్, శేఖర్లపల్లి శ్రీరాములు, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, అశ్వత్ నారాయణ, మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప, మండల తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ, ఆకుల రమణ, ఫక్రుద్దీన్, వడ్డీ శివప్ప, నరసింహమూర్తి, కోతుల మూర్తి, అశోక్, అనసూయమ్మ, రత్నమ్మ, జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా, జనసైనికుడు నాగరాజు, ఎర్రిస్వామి, డివి ఆనంద్, చరణ్, శివ శంకరప్ప, మూర్తి, మంజునాథ్, నవీన్, కూటమి నాయకులు, మాలలు ధరించిన తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి పుట్టినరోజు వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ( జేపీ నడ్డా) పుట్టినరోజు సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ నాయ కత్వంలో పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, శంకర్ రెడ్డి, కాటేపల్లి నరేష్, వడలు చంద్రారెడ్డి, జెకె జగన్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, వానవోలు బాలకృష్ణ, వెంకటాచలం, లక్ష్మీనరసి, లక్ష్మారెడ్డి, కుర్రు ఆంజనేయులు, మేరెడ్డిపల్లి వెంకటేష్, ముద్దు కృష్ణ, మేదర చంద్ర, గంగాధర్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### 1920ప్యాకెట్ల
## కర్ణాటక మద్యం స్వాధీనం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగమద్దయ్య అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో పెనుకొండ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన దాడులలో పాలసముద్రం క్రాస్ నందు అక్రమంగా తరలిస్తున్న 20 బాక్సులలో 1920 ప్యాకెట్ల కర్ణాటక మద్యం పెట్టరా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ సి సృజన్ బాబు తెలిపారు, అలాగే రూ.80 వేల విలువగల మద్యం నుపాల సముద్రం కు చెందిన ఏం.తిప్పన్న ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా సరే కర్ణాటక మద్య విక్రయించిన తరలించిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. తనిఖీల్లో ఎస్ఐ రాజశేఖర్, రాముడు, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, రమేష్, ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

### మానసిక రోగులను
## ఆసుపత్రికి తరలించి చికిత్స



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలో జడ్పీ కార్యాలయం, రైల్వే స్టేషన్, దేవాలయాల వద్ద , ఫుట్ పాత్ లపై తిరుగుతున్న మానసిక రోగులు, నిరాశ్రయులను మనో బందు సంస్థ సభ్యులు సోమవారం అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. గత నాలుగు నెలలుగా నగరంలో రోడ్లపై మానసిక స్థితి సరిగా లేకుండా, వ్యాధులతో బాధపడుతున్న దాదాపు 16 మందిని మనోబంధు కోఆర్డినేటర్ బాయినేని నాగేంద్రప్రసాద్, రీజనల్ కోఆర్డినేటర్ డా. ముచ్చుకోట సురేష్ బాబు, పుత్తా శివారెడ్డి, పైలెట్ సురేష్, ప్రో. కౌతాళం అనిత, లయన్ నాగ ప్రతాపరెడ్డి లు తరలించి వైద్యులతో మాట్లాడి చికిత్స అందిస్తున్నారు. వారు మాట్లాడుతూ మానసిక రోగులు, అనాధలు, నిరాశ్రయుల కోసం ప్రభుత్వమే షెల్టర్ హెూమ్స్ ఏర్పాటు చేసి, ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వారిని తరలించాలని కోరారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చే వలస కూలీల వివరాలు నమోదు చేసి, వారికి నైట్ షెల్టర్ లో ప్రాధాన్యత ఇచ్చి కదలికలను గమనిస్తూ ఉండాలని తెలిపారు.

## నూతన చౌకధాన్యపు డిపో ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పచ్చా అశోక్ చేతులమీదుగా నూతన చౌకధాన్యపు డిపోను ప్రారంభించడం జరిగింది. మండల పరిధిలోని కమ్మవారిపల్లి చౌకధాన్యపు డిపోను మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు కృష్ణరెడ్డికి కేటాయించగా సోమవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పచ్చా అశోక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డికి చౌకధాన్యపు డిపోను కేటాయించినందు వల్ల మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలుపుతూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సరుకులను అందజేయవల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం అశోక్తో పాటు కార్యక్రమానికి విచ్చేసిన తేదేపా సీనియర్ నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్టాభిరామయ్య, ఉపాధి స్కూల్ చైర్మన్ లక్ష్మినారాయణరెడ్డి, చేలురు బాపిరెడ్డి, మాజీ డీలర్ శేఖర్, చందూరు వారిపల్లి రంగప్ప, గొల్ల వెంకటేశ్, చాకలి శీనప్ప, రమేశ్, చాకలి నరసింహప్ప, ఈడిగ శ్రీరాములు, మణిశేఖర్రెడ్డి, శీను, గొల్ల మహేశ్, శంకర్రెడ్డి, ఈడిగ సాయి, మీసాల శీనా జనసేన నాయకులు నాగేంద్ర, రాఘవేంద్రతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఇంటి పట్టాలు మంజూరు చేయండి

## – గ్రీవెన్స్ సెల్‌లో పాత్రికేయుల వినతి...



హిందూపురం మేజర్ న్యూస్: ఇంటి పట్టాలను మంజూరు చేయాలని పాత్రికేయులు గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం సమర్పించారు.సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం తరఫున ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం హిందూపురం తాసిల్దార్ కార్యాలయం గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇంటి పట్టాలు మంజూరు చేయాలనితాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు ఉండడానికి ప్రభుత్వ స్థలం పక్కా గృహం మంజూరు చేయాలని వినతిలో కోరారు.ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తాసిల్దార్ పేర్కొన్నారు.

# చట్టాలపై విద్యార్థినులకు అవగాహన



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం బాలికలకు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర వివిధ రకాలైన చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించి అవగాహన కల్పించినట్లు సీఐ వివరించారు. ఆయన మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ ,క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, సైబర్ క్రైమ్, డ్రగ్స్, ట్రాఫిక్ , గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం పై అవగాహన ఉండాలన్నారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించి మంచి నడవడిక వైపు అడుగులు వేయాలని మహిళా పోలీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వలి భాష సిబ్బంది ఇంచార్జ్ ఎఫ్ ఓ రూప, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ

రొళ్ల మండలం న్యూస్: రొళ్ల మండలం గిడ్డబొమ్మనహల్లి,ప్రాథమిక పాఠశాల సందర్శనలో భాగంగా మొదట పాఠశాల కు సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించి మరియు ఈనెల ఏడవ తేదీన జరగబోయే తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను విద్యార్థులకు అందజేయడం జరిగినది అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఏడవ తేదీ జరగబోయే సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగినది.



# కాంగ్రెస్ పార్టీ నాయకుడికి పరామర్శ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని తంగేడు కుంట ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొట్ల రమణప్ప గత కొన్ని రోజుల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం ఆయనను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కదిరప్ప పరామర్శించి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. వైద్యులు సూచించిన మేరకు నడుచుకోవాలని ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే అందించడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలక గంగన్న ,తిరుపాలు, శ్రీనివాసులు, గంగాద్రి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# మండల ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నిక



ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ : ఓడిచెరువు మండల ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీని కదిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి సాదిక్ వలి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.భుజంగరావు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎస్. షాజహాన్ బాషా,మండల ప్రధాన కార్యదర్శిగా ఎం. రంగప్ప, మండల గౌరవ అధ్యక్షులుగా పి. ఆది మూర్తి,మండల ఉపాధ్యక్షులుగా ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,గౌరవ సభ్యులుగా డి. మహబూబ్ బాషా, జి బాబా ఫక్రుద్దీన్, కొవ్వూరి విశ్వనాథ్ రెడ్డి, గౌరవ సలహాదారులు మల్లికార్జున్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని పాత్రికేయులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# పత్రికా కథనాలపై స్పందించండి..

## – కలెక్టర్‌ను కోరిన జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలతో పాటు మధ్యాహ్న భోజనం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గత వారం రోజుల నుంచి శ్రీ సత్యసాయి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అరకొరగా పంపిణీ అవుతున్న కోడిగుడ్లు, ఆ శాఖలోని అవినీతి అధికారుల–పంపిణీదారుల బాగోతంపై "సూర్య"పత్రికలో వస్తున్న కథనాలపై స్పందించాలని వినతిపత్రంలో కోరారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినియోగదారుల జిల్లా సంఘ అధ్యక్షులు సురేష్ కుమార్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు, మధ్యాహ్న భోజనం పథకానికి అందజేస్తున్న పోషక ఆహారాలు సక్రమంగా అందజేయడం లేదని, అధికారులు–కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే పత్రిక కథనాలపై దృష్టి సారించాలని కోరారు. వరుసగా వస్తున్న పత్రిక కథనాలపై సంబంధిత అధికారులు



నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని, వీటిపై ప్రత్యేక అధికారినీ నియమించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. పక్కదారి పడుతున్న పోషక పదార్థాలపై, అందుకు కారకులైన వారిపై సమగ్ర విచారణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఎసిడిఎస్ పిడి వరలక్ష్మికి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణం లోని పాత మసీదు వద్ద ఉన్న పసువుల ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ పనులను సోమవారం మాజీ మంత్రి రఘువీరారెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ కిఫాయతుల్లాకు ఘనంగా సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయాతుల్లా, ను పట్టణంలోని కిఫాయాతుల్లా యువ సైన్యం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కిఫాయాతుల్లా కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ కో ఆర్డినేటర్ గా డిసిసి అద్యక్షులు యం.యచ్. ఇనయతుల్లా ఆశీస్సులతో పిసిసి అధ్యక్షురాలు షర్మిళమ్మ చేతుల మీదుగా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా కిఫాయాతుల్లాకు శాలువాలు పూల హారాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సాగునీటి సంఘాల ఎన్నికపై అధికారులకు శిక్షణ కార్యక్రమం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలం లో చెరువులు కు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ సభ్యుల ఎంపికపై సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబురావు, ఇరిగేషన్ ఏఈ అరుణ కుమారి లు ఈవో, పిఓ, ఏపిఓ ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు. సందర్భంగా ఈనెల 8న మండలం లోని పోరెడ్డివారిపల్లి చెరువు కు సంబంధించిన సాగునీటి సంఘం కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఎన్నికల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చైర్మన్ వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల ఎన్నిక ఎంపిక చేసే విధానాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్నదమ్ములపై కర్రలతో దాడి





యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి వేములపాడు గ్రామం నందు సోమవారం ఇంటిముందు అరుగు విషయంలో అన్నదమ్ములు పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి లపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కర్రలతో దాడి చేసినట్లు క్షతగాత్రులు తెలిపారు. తమ ఇంటి ముందు అరుగు పూర్వం నుండి ఉన్నట్లు, రామచంద్రారెడ్డి, నారాయణ, షరీఫ్, అఖిల్, మస్తాన్ లు తొలగించే ప్రయత్నం చేస్తూ ఉండగా పెద్ద పుల్లారెడ్డి చిన్న పుల్లారెడ్డి లో అడ్డుకున్నట్లు, వారిపై వెంటనే ఐదు మంది కర్రలతో దాడి చేసినట్లు, దాడిలో రక్త గాయాలయ్యాయని, వెంటనే 108 సహాయంతో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నట్లు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పెద్ద పుల్లారెడ్డి తెలిపారు.

# హరీష్ పాఠశాలలో కంప్యూటర్ అక్షరాస్యత, కాలుష్య నివారణ దినోత్సవం

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో సోమవారం ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత, జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కంప్యూటర్ వాడకంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం ఏ రంగాల్లో ఉద్యోగాలు పొందాలన్నా కంప్యూటర్ వాడకంపై అవగాహన ఉండాలన్నారు. కావున ప్రతి ఒక్కరూ కంప్యూటర్ వాడకంలో నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలుష్య రహిత సమాజం కోసం తప్పనిసరిగా అందరూ కృషి చేయాలని చెప్పారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. కాలుష్య రహిత సమాజంగా మార్చు కోవడానికి తప్పకుండా అందరి కృషి అవసర మన్నారు. ఇదే సందర్భంలో కంప్యూటర్, కాలుష్య నివారణ అంశాల పై విద్యార్థులు చేసిన పరికరాలు, డ్రాయింగ్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసు ఖాతాలకు.. సంక్షేమ పథకాలకు సంబంధం లేదు...

## - ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ - పోస్టాఫీసు ఖాతాల పేరుతో అసత్యప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు...

**రామగిరి మేజర్ న్యూస్:** పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వర్తిస్తాయంటూ జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వెంకటాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను వివిధ గ్రామాల ప్రజలు కలిసిన సమయంలో ఈ ప్రచారం గురించి ఫిర్యాదులు చేశారు. ఆడ బిడ్డ నిధి, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ ఇలాంటి పథకాలు రావాలంటే పోస్టాఫీసులో ఖాతా ఉండాలని తపాలా శాఖ వారితో పాటు కొందరు ప్రచారం చేస్తున్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ, కేంద్ర ప్రభుత్వ నుంచి కానీ ఎలాంటి ఆదేశాలు లేవని ఈ సందర్భం



గా సునీత క్లారిటీ ఇచ్చారు. సంక్షేమ పథకాలకు, పోస్టాఫీసు ఖాతాలకు ఏమాత్రం సంబంధం లేదన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు నమ్మి పోస్టాఫీసుల చుట్టూ తిరగవద్దన్నారు. పోస్టాఫీసులో ఖాతా ఉంటే కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించి.. వారు సమ్మతిస్తే ఖాతాలు తీసుకోవచ్చు కానీ.. సంక్షేమ పథకాలకు ముడి పెట్టి ప్రచారం చేస్తే ప్రభుత్వం తరపున చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోస్టల్ అధికారులు కూడా దీనిపై దృష్టి సారించి.. ఇలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా చూడాలన్నారు. ప్రజలెవరూ ఇలాంటి మాటలు నమ్మాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం నుంచి ఏవైనా ఆదేశాలు వస్తే.. సచివాలయ సిబ్బంది లేదా టీడీపీ నాయకుల ద్వారా మీకు సమాచారం అందిస్తామని సునీత తెలిపారు.

## పరిమితికి మించి ప్రయాణీకులను

# తరలించే ఆటోలపై చర్యలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పరిమితికి మించి ప్రయాణీకులను తరలించే ఆటోలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. అధికలోడ్‌తో వెళ్లడం సురక్షితం కాదన్నారు. ఈవిషయాన్ని ఇటు డ్రైవర్లు... అటు ప్రయాణీకులు గుర్తించి ఓవర్లోడింగ్ కు స్వస్తి పలకాల న్నారు. ప్రయాణీకులను ఎక్కువ మందిని తరలిస్తే అధికంగా డబ్బు వస్తుందనే ఆశ ఆటో డ్రైవర్లో... త్వరితగతిన గమ్యం చేరుకోవచ్చనే అభిప్రాయం ప్రయాణీకుల్లో... వెరసి అర్ధాంతరంగా ప్రాణాలు గాలిలో కలిసిపోయి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ఓవర్ లోడ్ తో వెళ్లే ఆటోల్లో ప్రయాణించే ముందు క్షణం ఆలోచించి అందుకు దూరంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**- గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు



అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 10 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 29 మందిని అరెస్టు చేసి రూ. 4,56,850/- నగదు సీజ్ చేశారు. మట్కాకు సంబంధించి 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 29,960/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 9,765 కేసులు నమోదు చేశారు. రూ. 21,40,235/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 464 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 84 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు.

## బాధితులకు చట్టం పరిధిలో

## తక్షణ న్యాయం అందించేలా చర్యలు : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంను జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ నిర్వహించారు. సోమవారము శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, ఆన్ లైన్ మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డి.సి.ఆర్.బి సి.ఐ శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి..

### - సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకుని ప్రశాంతంగా ఉండాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసులు, కోర్టు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన హిందూపురం న్యాయస్థానాలలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పోలీసులు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న గుర్తించి ఇరు వర్గాలతో చర్చించి పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను ఇరు వర్గాలకు తెలియజేయాల న్నారు. ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాల మేరకు పోలీసులు కేసుల పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. చిన్నపాటి తగాదాలు, రాజీ అయ్యే కేసులు ఉంటే ఇరువర్గాలను సామరస్యంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నగేష్, వివిధ స్టేషన్ల పోలీసులు, లోక్ అదాలత్ శారద, వివిధ న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## ప్రజలు అందించే ఫిర్యాదులపై

# అలసత్వం వద్దు..

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**యల్లనూరు (శింగనమల)మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని నేరుగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రోడ్లు,వీధి దీపాలు,పింఛన్లు, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై ప్రజల నుంచి స్వీకరించారు. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వం భూముల గురించి చేసిన రీ-సర్వేలో అవకతవకలు జరిగాయని,న్యాయం చేయాలని అర్జీలు రావడం కొస మెరుపు.ప్రజలు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ల పై ఎక్కడ నిర్లక్ష్య వైఖరి లేకుండా, ప్రతి ఒక్క వినతిపత్రం పై జవాబుదారీతనం ఉండటం తప్పనిసరి అని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా అర్హులైన పేదలకు బియ్యం కార్డులు అందించడంలో కృషి చేయాలని కోరారు.ప్రతి సంక్షేమ పథకానికి బియ్యం కార్డు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మండలంలో ప్రజలు ఇచ్చిన అర్జీలు పై సకాలంలో స్పందించి, వేగంగా పరిష్కరించాలని పేర్కొన్నారు.భూ సమస్యలు పై నిర్ణిత కాలంలో పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, మండల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వాములకు 40రోజులు అన్నదానం

గంగపూజకు హజరైన రమాకాంత్ రెడ్డి తనయులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియమ నిబంధనలతో కఠోర దీక్షతో అయ్యప్ప స్వామి మాలలు ధరించి ఇష్టా నిష్టిగా 41రోజులు పూజా కార్యక్రమాల్లో నిమగ్నమైన అయ్యప్ప స్వాముల అందరికీ అన్నదాన కార్యక్రమం వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శివానగర్ లో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం గంగపూజ నిర్వహించారు అయ్యప్పస్వాములు, ఈ సందర్భంగ అయ్యప్ప స్వాములకు వరుసగా గత నాలుగెళ్ళుగ 40 రోజులు అన్నదానం చేస్తున్నారు. ఆర్ కే ఏఫ్ ఎం యస్ అధినేత రమాకాంత్ రెడ్డి, ఇందులో భాగంగ గంగ పూజకు రమాకాంత్ రెడ్డి తనయులు పార్థసారథిరెడ్డి, యశ్వంత్ రెడ్డి హజరయ్యారు. స్వామి సుధిర్ రెడ్డి మాట్లాడుతు అయ్యప్ప స్వాములకు ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తు,గుడికి సంబందించి ఏ అవసరమున్న రమాకాంత్ రెడ్డి వారి తనయులు ఎంతో సహయ సాకారాలు అందిస్తున్నారని, అయ్యప్ప స్వామి సేవలో వీరు ఉండడం ఆనందంగ ఉందన్నారు. ఇలాంటి అన్నదాతలకు అయ్యప్పస్వామి,ఆ దేవుడి కరుణ కటాక్షాలు అందించి, వీరీ కుటుంబం ఆయుర్ ఆరోగ్యాలతో, సిరి సంపదలతో విరజిల్లాలని అయ్యప్పస్వాములు పార్థసారథిరెడ్డి, యశ్వంత్ రెడ్డి ని ఆశీర్వదించారు. శాలువాలతో సన్మానించి, పూలమాలలు వేసి, అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా స్వాములు సుధీర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, మూర్తి నారాయణ, నవీన్, మంజునాథ్, తదితరులు పాల్గోన్నారు.

# పెళ్లి పీటలెక్కబోయిన ఇంటర్ విద్యార్థిని.. అడ్డుకున్న అధికారులు

-ఇరు వర్గాల వారికి కౌన్సెలింగ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టుమని పదహారేళ్లు కూడా లేని అమ్మాయికి 26 ఏళ్ల యువకుడితో పెళ్లి చేయాలని రెండు కుటుంబాల వారు భావించారు. అమ్మాయి మరో రెండ్రోజుల్లో పెళ్లి పీటలెక్కబోతునట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఐసీడీఎస్ సహా ఇతర శాఖల అధికారులు రంగంలోకి ది బాల్యవివాహన్న అడ్డుకున్న రూ. వివరాలు లోనికి వెళితే గోరంట్ల పంచాయతీ లో ఉన్న గుమ్మయ్యగారిపల్లిలో. గ్రామానికి చెందిన ఓ అమ్మాయి(16) పుట్టపర్తి మండలంలోని ఓ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె చదువు అలా కొనసాగుతుండగానే..కుటుంబ సభ్యులు తమ బరువు దింపుకోవాలని భావించి బెంగళూరులోని ఓ ప్రయివేటు సంస్థలో పని చేసే 26 ఏళ్ల కుర్రాడికిచ్చి పెళ్లి చేయాలని సంకల్పించారు. రెండు కుటుంబాల వారు నిర్ణయిచడం జరిగింది. బుధవారం బాల్య వివాహం జరగాల్సి ఉంది. అంతలోనే ఐసీడీఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ రజితకు గ్రామస్తులు ఉప్పందించగా ఆమె వెంటనే అంగన్వాడీ వర్కర్లను అప్రమత్తం పంచాయతీ కార్యదర్శులు సౌమ్య, లక్ష్మీ ప్రసన్న, మహిళా పోలీస్ ఎం.ఎం.గ్లోరి, అంగన్వాడీ వర్కర్లు విజయ మ్మ, పద్మలు గ్రామానికి చేరుకొని. పెళ్లి ఏర్పాట్లలో ఉన్న రెండు కుటుంబాల వారిని కలసి అమ్మాయి, అబ్బాయితో విడివిడిగా మాట్లాడారు. వారి వారి తల్లిదండ్రులతో విడివిడిగా, మరోసారి రెండు వర్గాల వారిని ఒకటి చేసి గట్టిగా కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, తలెత్తే సమస్యలు, చట్ట ప్రకారం పడే శిక్ష గురించి సూపర్ వైజర్ రజిత వివరించారు. బాల్య వివాహాలు చేసినా, హాజరైనా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. వారితో రాతపూర్వకంగా రాయించుకున్నారు. ఆ విధంగా బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు.

అదే ఇంట్లో బడి మానేసిన అబ్బాయి గుర్తింపు : గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో బాల్య వివాహాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన అధికారుల బృందానికి ఏడో తరగతితో బడి మానేసిన పిల్లాడు కంట పడ్డాడు. చదువు విలువ గురించి వివరించారు. చదువుకోకపోతే జీవితం ఎంత దయనీయంగా, భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా విడమరిచి చెప్పారు. అనంతరం ఎంఈఓ తో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత ఫోన్ లో మాట్లాడారు. తిరిగి స్కూల్ లో చేర్పించేలా సూచించారు. ఒకటి, రెండు రోజుల్లో డ్రాపవుట్ ను తిరిగి స్కూల్ లో చేర్పిస్తామని ఎంఈఓ తెలిపారు.

## 104కార్మికుల
# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




**ధర్మవరం మేజర్ న్యూస్ :** 104 కార్మికుల సమస్యలను పరిష్క రించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ పేర్కొ న్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 104 ఉద్యోగులు దాదాపు నెల రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. గత 16 ఏళ్లగా 104 కార్మికులు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ అనారోగ్యాకారణాలవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనప్పుడు వారికి రాత్రింబవళ్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్రెడ్డి సీఎంగా ఉన్నప్పటి నుంచి వారు ప్రజలకు సేవలు అందిను బిన్నారన్నారు. జగన్ సీఎం అయిన తరువాత 104 కార్మికులను అరవిందోసంస్థకు అప్పగించారన్నారు. అప్పటి నుంచి వారిప్రజలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన పలితంలేక 104 డ్రైవర్లు నిరంతరం అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్నారన్నారు. ప్రధానంగా 104 కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని, ప్రతినెల వేతనాలు ఇవ్వాలని, వాహనాల రిపేర్లు ప్రభుత్వమే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీరైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సీఐటీయూమండల కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, జంగమన్నలుపాల్గొన్నారు.

# ఐకెపి యానిమేటర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలి

-మోకాళ్ళపై నిరసన కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 15 సంవత్స రాలనుంచి గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న ఐకెపి యానిమేటర్స్ ను రాష్ట్రవ్యాప్తంగా తొలగించడం జరిగిందనీ, ఇది చాలా అన్యాయం అని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, అదే సందర్భంలో హైకోర్టు లో పిటిషన్ వేయడం జరిగిందన్నారు, హైకోర్టు పిడికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందనీ, గతంలో ఎవరైతే ఐకెపి యానిమేటర్స్ గా పని చేస్తున్నారు వారి పనులకు ఆటంకం కలిగించకూడదని ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆర్డర్ ను గోరంట్ల మండల ఏపీఎంకి యానివేటర్స్ ఇద్దామని వెళ్ళగా అక్కడ ఏపీఎం పుట్టపర్తిలో ట్రైనింగ్ లో ఉన్నాననీ చెప్పారన్నారు, ఐకేపీ కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో నిరసనగా కార్యాలయం ఎదుట మోకాళ్ళ మీద కూర్చుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, భవణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశు, ఐకెపి యానిమేటర్స్ పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు రూ.కోటీ90లక్షల నిధులు మంజూరు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రములో రహదారుల నిర్మాణాలకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెదేపా పట్టణ అధ్యక్షులు ఎం.రాంజినీయులు, పార్టీ సీనియర్ నాయకులు యేళ్ళ తిమ్మప్ప ప్యారం కేశవా నంద తెలిపారు. పట్టణంలోని బూత్ నెంబర్ 130 బియ్యం గోడౌన్ వద్ద ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు భూమి పూజలు నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్ పట్టణంలో అవసరమున్న ప్రతి చోట సిమెంట్ రోడ్లు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణాలకు పెద్ద ఎత్తున ఉపాధి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్ద కోట్ల రాజేష్, మోపిడి బాబు, ఫొత్తురు నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి కట్టుబడి ఖలందర్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, చేజాల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి సుంకన్న, బూత్ కమిటీ కన్వీనర్ లు వడ్డే లాలుస్వామి, ఆకుతోట బాలాజీ, చిట్టా రఘు, శంకర్ సుదర్శన్, చాకలి నరేష్, కురువ రమేష్, జియో అనిల్ కుమార్, నూర్ భాషా, కాంట్రాక్టర్ భాష తదితురులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి సస్పెండ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి

- సత్య సాయి జిల్లా యూటీఫ్ శాఖ తీవ్ర అభ్యంతరం.
- హత్య చేసిన నిందితులని కఠినంగా శిక్షించాలి
- యూటీఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి.



**మడకశిర,మేజర్ న్యూస్ :**ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన బాలుడు చేతన్ హత్య చాలా భాధాకరమని జిల్లా యూటీఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని జిల్లెడగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ, ఆమిధాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న చేతన్ అనే విద్యార్థిని 28.11.24 వ తేదిన విరామ సమయంలో స్వయానా మేనమామ అశోక్ వచ్చి అబ్బాయిని తీసుకొని వెళ్ళి హత్య చేయడం చాలా దారుణమైన సంఘటనగా వారు పేర్కొన్నారు.యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన చేతన్ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంలో ఎటువంటి సంబంధంలేని ప్రధానోపాధ్యాయుడు జబేజ్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. పాఠశాలకు విరామ సమయంలో , విద్యార్థి మేనమామ వచ్చి అతని ఇష్టపూర్వకంగా ఎలాంటి ప్రతిఘటన లేకుండా వారి వెంట వెళితే దీనికి ఉపాధ్యాయులను భాధ్యులను చేయడాన్ని యూటీఫ్ వ్యతిరేకస్తున్నదని జిల్లా యూటీఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి తెలిపారు..ఇలాంటి విషయాలకు ఉపాధ్యాయులను బాద్యుల్ని చేయడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.సుమారు 438 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు కనీసం బోధనేతర సిబ్బంది ఒక్కరు కూడా లేకపోవడం అన్ని పనులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసుకోవడమే కాకుండా , దాదాపు పది, పదిహేను రోజుల నుంచి అన్నీ పాఠశాలల్లో అపార్ కార్యక్రమాలతో ఉపాధ్యాయులు పని ఒత్తిడితో సతమతమవుతున్నారన్నారు.. భోధన పట్ల శ్రద్ధ పెట్టాలనే ఆలోచన కాకుండా ఇలాంటి విషయాలపై శ్రద్ధ పెట్టాలని అధికారులు ఉపాధ్యాయులను ఒత్తిడి చేయడమే అవుతుంది. ఇది ఎంత మాత్రం న్యాయం కాదన్నారు . కాబట్టి ఈ విషయాలాన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఆమీదాలగొంది ప్రధానోపాధ్యాయులైన జబేజ్ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలనీ అదేవిదంగా పి.ఈ. టి. ప్రసూనా గారి షోకాజ్ నోటీసును ఉపసంహరించాలని జిల్లా విద్యా శాఖధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమం లో యూటీఫ్ జిల్లా అధ్యక్షులు కే భూతన్న, ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు, సహాధ్యక్షురాలు సీతామాలక్ష్మి, కోశాధికారి డి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు మారుతి శ్రీనివాస్, మేరీ వరకుమారి, జిల్లా కార్యదర్శులు తాహిర్ వలి, సుబ్బారెడ్డి, నరేష్ కుమార్, శివకుమార్, లక్ష్మీనారాయణ, నర్సింగప్ప, అనిల్ కుమార్, లతా దేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక




**పరిగి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా సదస్సును మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పీడీ విజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 01. 04. 2023నుండి 31. 03. 2024 వివిధ పనులపై 22. 11. 2024నుంచి 01. 12. 2024 17వ విడత సామాజిక తనిఖీ బృందం వారం రోజులుగా ఉపాధి హామీలో జరిగిన అవకతవకల పై వివరాలు సేకరించారు. ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించలేదని నమోదు ప్రక్రియ అంతంతమాత్రంగా చేశారు సోమవారం ప్రజా వేదిక కార్యక్రమం పీడీ విజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది గుర్తించిన అంశాలను సామాజిక తనిఖీ ప్రజా వేదిక ద్వారా బహిర్గతం చేశారు. వారం రోజుల పాటు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో అనేక విషయాలు వెలుగు చూశాయి. ప్రతి గ్రామంలో పనులకు సంబంధించిన బోర్డుల ఏర్పా టు చేయాలని ఎన్ని లక్షల పనులు చేశారు, ఎక్కడెక్కడ ఎన్ని పనులు చేశారు, ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరిందనే విషయాలకు సంబంధించిన బోర్డులు తనిఖీల్లో ఎక్కడా కనిపించలేదని తెలిపారు.గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం ఐదు కోట్ల నలభై లక్షలు గాను 55వేలు అవకతవకలు జరిగాయి అంటూ వెంటనే వాటిని రికవరీ చేయాలని పిడి ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీ డి శివానంద నాయక్ నాగేశ్వరరావు ఎస్ఆర్పి ఆవులయ్య ఏపీవో చంద్రశేఖర్ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తే వ్యక్తిగతంగా కంటెంప్ట్ ఆఫ్ కోర్టుకు పోవడానికి సిద్ధం - సిఐటియు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** విఓఏ ల విధులకు ఆటంకాలు, తొలగింపులకు గురి చేస్తున్న సీసీల పై చర్యలు తీసుకొని విఓఏ ల విధులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. పుట్టపర్తి ఏసి క్లస్టర్ పద్మావతి కి. కొత్తచెరువు ఏపీఎం నారాయణ కి సిఐటియు ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలతో సోమవారం అందజేశారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఓసి/మైనార్టీ వర్గానికి చెందిన 10 నుండి 18 సంవత్సరాలుగా వి ఓ ఏ గా పని చేస్తున్న సీ సీ లు ప్రస్తుతం వి ఓ ఏ గా విధులు నుండి తప్పు కోవాలని మా విధుల నిర్వహణకు అడ్డు పడుతూ వేధింపులకు గురి చేస్తున్నారనీ మాకు మరింత భయం కలిగే విధంగా వి ఓ ఏ ల ప్రభుత్వ వెబ్ సైట్ నుండి మా పేర్లను తొలగించి, గ్రామైక్య సంఘాల గ్రూపుల నందు బలవంతంగా వివిఓగా తొలగింపుకు తీర్మానాలు చేయించేందుకు దగ్గరుండి కొంత మంది సీ సీ లు సహకారం అందిస్తున్నారు. సీ , సీ అధికార పార్టీ నాయకులకు పరోక్షంగా పనిచేస్తూ మా విధులకు దూరం చేస్తూ సంఘాల మినిట్స్ రిజిస్టర్ లు ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారు. సంఘాల ఆర్థిక లావా దేవీలకు ( పొదుపు , అప్పులు చెల్లింపులు ) సీసీ లు బ్యాంక్ అధికారులకు ఫోన్ చేసి వీరిని తొలగించామని సహకరించవద్దని మాట పూర్వకంగా తెలపడం బాధాకరమన్నారు. సీసీలు మా విధుల పట్ల ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామైఖ్య సంఘాల అనుమతులు విఓఏ ల నియమ నిబంధనలకు ప్రభుత్వ సూచనలకు పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావున మా విధులకు ఆటంకాలు , తొలగింపు చర్యలు మానుకొని నా ఉద్యోగ ఉపాధికి భద్రత కల్పిస్తూ మాకు న్యాయం చేయాలని, గౌరవ హైకోర్టు ఉత్తర్వులు సర్ఫ్ సిఓ ఇచ్చిన సర్కులర్ జిల్లా పిడి అధికారి ఇచ్చిన సర్కులర్లను జత చేసి ఇవ్వడం జరిగింది. వీటిని కూడా అధికమించి మాకు ఇబ్బందులకు గురి చేస్తే మేము వ్యక్తిగతంగా కంటెంట్ కు వెళ్లి మా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యూ నాయకులు బ్యాలన్స్ వివో ఏ జిల్లా కో కన్వీనర్ వెంకట్రాముడు సుజాత అశ్వనీ రామాంజనమ్మ, ప్రసాదు, ఆదిశేష రెడ్డి, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేసే కార్మికుడు మృతి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలో సత్య సాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుడు నానబాల నాగభూషణం (46) సంవత్సరాలు అనారోగ్యంతో వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కర్నూల్ లో ఓ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సత్యసాయి కార్మికులు తెలిపారు. వివరాలు లోకి వెళ్తే..రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నానా బాల నాగభూషణం సత్య సాయి తాగునీటి పథకం ఆవిర్భావం నుంచి వివిధ గ్రామాల్లో పనిచేసి ప్రజలకు సేవలందించి గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారు. 26 సంవత్సరాలు సత్యసాయి సంస్థలో పనిచేసి గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారు. గత వారం రోజులుగా అనారోగ్యానికి గురై కదిరి, అనంతపురం, బెంగళూరు సెయింట్ జాన్ ఆస్పత్రి, కర్నూల్ ఆసుపత్రిలో చికిత్సలు పొందడం జరుగుతుంది. సోమవారం కర్నూల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని, కుటుంబ సభ్యులు, బంధువులు సాయి కార్మికులు పేర్కొ న్నారు. సత్య సాయి సంస్థ పని చేసి అందరితో నా కలిసిమెలిసి ఉండే నాగభూషణం మృతి చెందాడని తెలుసుకున్న తోటి మిత్రులు స్నేహితులు బంధువులు ఒక్క సారిగా శోక సంద్రంలో మునిగిపోయారు. అం దరితో కలిసి మెలిసి ఉండే మిత్రుడు చనిపోయాడని తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి లోనయ్యారు. నల్ల మాడ సత్యసాయి సంస్థల పని చేసే సిబ్బంది తమ తోటి కార్మడు మృతి చెందాడని తెలిసిన వెంటనే శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వానికి సత్యసాయి సంస్థ నాయకత్వానికి తెలియజేసి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కార్మికులు తెలిపారు. మృతునికి భార్య, వరాలమ్మ కుమార్తె రక్షిత (త్రిబుల్ ఐటీ) చదువుతోంది. రెండవ కుమార్తె హర్షిత (ఇంటర్ ద్వితీయ సంవత్సరం) విద్య అభ్యసిస్తుండగా, కుమారుడు ఐదో తరగతి చదువుతున్నాడు. ఏది ఏమైనా కార్మకుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబానికి చేయూత అందించాల్సిన అవసరం ఉందని మండల వాసులు కోరుతున్నారు. శాసనసభ్యులు ఆ కుటుంబానికి చేయూత అందించేందుకు కృషి చేయాలని మండల నాయకులు ప్రజలు కోరారు.

## పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామంలోని అతి పురాతమైన శివాలయంలో సోమవారం కార్తీక మాసం ముగింపు వారోత్సవాల్లో భాగంగా తరిమెల వంశీ గోకుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా వుండాలని వినాయక,నవగ్రహాల పూజలతో పాటు ప్రత్యేక హెూమం నిర్వహించినట్లు తెలియజేశారు.





# జిల్లాలో తెల్లవారుజాము నుండి ముమ్మరంగా వాహన తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు ఈరోజు తెల్లవారుజామున నుండీ జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులతో పాటు జిల్లా మరియు గ్రామీణ రహదారులపై వెళ్లిన ప్రతీ వాహనాన్ని చెక్ చేసి పంపారు. చైన్ స్నాచింగులకు అడ్డుకట్ట, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, అక్రమ మద్యం, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణ, గంజాయి, తదితర మత్తు పదార్థాలు అక్రమంగా తరలించకుండా వాహనాల తనిఖీలు కొనసాగాయి.

# అధికారులు స్పందించడంతో ధర్నా రద్దు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మామిళ్ల కుంట క్రాస్ లోని దళితవాడలో మౌలిక వసతుల కల్పన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించాలనీ నిర్ణయించగా, విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది సోమవారం ఉదయం మామిళ్ళ కుంట క్రాస్ దళితవాడకు చేరుకుని మౌలిక వసతులను కల్పించడానికి అన్ని ఏర్పాట్లను చేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు ( గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు , ఎలక్ట్రీషియన్ నర్సింహులు ) స్పందించి వీధిలైట్లు వేయడానికి కాలనీలో పర్యటించి కాలనీ వాసులు , నాయకులు తో మాట్లాడి వీధిలైట్లు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నారు. తీసుకోవడంతో సంఘం నాయకులు ధర్నాను రద్దు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న జిల్లా కోశాధికారి సాకే వెంకటేశ్వర్లు స్థానికులు రమాదేవి , భాగ్యమ్మ , లక్ష్మమ్మ, వెంకటేశులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని తినుబండారాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### - పాత ఊరులోని దుకాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు , పోలీసులతో సంయుక్త దాడులు - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్కూలు పిల్లలకు సంబంధించి... నాణ్యత లేని తినుబండారాలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెచ్చరిం చారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్థానిక పాతఊరు ప్రాంతంలో పోలీసులు,ఫుడ్ సేఫ్టీ అధికారుల సంయుక్తంగా ఈరోజు దాడులు నిర్వహించారు. స్కూల్లు దగ్గర నాణ్యతలేని కురుకురేలు, తదితర తినే వస్తువులకు సంబంధించిన పాకెట్లు అమ్ముతున్నారని ప్రజల నుండీ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు అందింది. ఈనేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు ఒన్ టౌన్ పోలీసులను క్షేత్రస్థాయిలోకి పంపి దాడులు చేయించారు. స్థానిక గాంధీబజార్, తాడిపత్రి బస్టాండ్, తదితర ప్రాంతాలలో ఈ బృందాలు తనిఖీలు చేపట్టాయి. చిన్న పిల్లలు అధికంగా తినే కుర్ కురే, తదితర పాకెట్లను చెక్ చేశారు. వాటికి సంబంధించిన బిల్లులను మరియు ఉత్పత్తి చేసి విక్రయాలు జరిపిన సంబంధిత కంపెనీల పర్మిషన్లను పరిశీలించారు. లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుంటే అలాంటి దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని సూచించారు. స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారిణి తస్లిమ, సిబ్బంది , ఒన్ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

# టిప్పు సుల్తాన్ జయంత్యోత్సవాలలో భాగంగా యువత రక్తదానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని బసవనపల్లిలో టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలు బసవన పల్లి టిప్పు సుల్తాన్ కమిటీ హాబీబుల్లా ఇర్షాద్ ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి ఆధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ముస్లిం పాల్గొని భారత మాతృభూమి కోసం అసువులు బాసిన షహీద్ టిప్పు సుల్తాన్ అమర్ హై జోహార్ టిప్పు సుల్తాన్ అంటూ జయంతి సందర్భంగా పూల వర్షం కురిపిస్తూ బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బసవనపల్లి యువకులు రక్తదానం అన్నదానం చేశారు. త్వరలో ఉచిత వైద్య శిబిరం ఏర్పటు చేసి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లీ అజీంబాషా, అల్లా బకష్, బాబా జాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.




## హెచ్ఐవిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

### - ఎస్సై ఇషాక్ బాషా

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : చాప కింద నీరులా వ్యాపించి హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని, క్రమశిక్షణ కలిగిన జీవన విధానం, ఆరోగ్యవంతమైన ఆహారం, నాణ్యమైన వైద్య సేవల ద్వారా హెచ్ ఐవి ని అరికట్టవచ్చని సోమవారం స్థానిక ఎస్ ఆర్ డీడీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై ఇశాక్ భాషా తెలిపారు. 2023 సంవత్సరం వైద్య నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు రెండవ స్థానంలో ఉందన్నారు. అనంతపురం, సత్య సాయి జిల్లాల్లో సుమారు 25వేల మంది హెచ్ఐవి బారిన పడినట్లు నివేదికలు తెలుపుతు ఉన్నాయన్నారు. నిర్లక్ష్యం, అపరిచిత వ్యక్తులతో వైవాహిక సంబంధాలు, హెచ్ఐవి సోకిన వారి రక్తం స్వీకరించిన, వారికి వినియోగించిన ఇంజక్షన్ సూదులను వినియోగించిన వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన జీవన విధానం, ఆరోగ్యవంతమైన ఆహారం, వ్యాధి లక్షణాలు కనిపించిన సత్వరమే వైద్య సేవలు పొందిన వ్యాధి నిరోధానికి అవకాశం ఉందన్నారు. గతంలో హెచ్ఐవి వ్యాధి సోకిన ప్రాణాలపై ఆశలు వదులుకొని పరిస్థితి కాగా నేడు నాణ్యమైన వైద్య సేవలు, మందులు అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, ఆర్డిటి ఆసుపత్రు లలో లభిస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు సోకిన వెంటనే అధైర్య పడక వైద్య సహాయం పొందాలన్నారు. వ్యాధి సంక్రమించే విధానాలను, జాగ్ర త్తలను, నివారణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి, ఆర్డిటి ఎటిఎల్ కృష్ణ, ఎస్టిఎల్ కావేరి, కౌన్సిలర్ పర్వీన్, సిబ్బంది జయప్రకాష్, రమణ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 4న ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డే

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నాలుగు సచివాలయాల పరిధి లోని ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ భాస్కర్ తెలిపారు. ముదిగుబ్బ పట్టణ పరిధిలోని ఒకటి, రెండు, మూడు, నాలుగు, సచివాలయ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సమావేశంలో అధికా రుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని ప్రజల సత్వర సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమానికి రూ.75,000 విరాళం

### –లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్

హిందూపురం మేజర్ న్యూస్:– అయ్యప్ప స్వామి మాలను ధరించి 41 రోజు నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో దీక్షభూని న అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన ఏర్పాటుకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ రూ.75000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణం లోని బెంగళూరు రోడ్డు లోగల పలని నగర్ లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ డి.ఈ.రమేష్ అధ్యక్షతన జరిగిన అన్నదాన కార్యక్రమంలో సోమవారం సమాజ సేవకులు ,రామామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ లో ఉన్న దాదాపు 950 మంది అయ్యప్ప స్వామి భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన భవనం లో తానే స్వయంగా భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం వడ్డించి తన భక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి పట్ల తనకు భక్తి విశ్వాసాలు మెండుగా వున్నాయన్నారు. అన్నదాన



కార్యక్రమానికి తనవంతు సహకారంగా రూ .75,000 ఆర్థిక సహాయం అందజేయడం పూర్వజన్మ సుకృతమని దేవుని సేవ చేయడానికి ఎప్పటికీ వెనకాడని ఎల్లవేళలా దైవతా కార్యక్రమాన్ని మనసా వాచా కర్మణా నిర్వహించడానికి వెనుకంజ వేసే ప్రసక్తి లేదన్నారు. అదేవిధంగా హిందువులు ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అయ్యప్పస్వామి మండల పూజ తరువాత కూడా అయ్యప్పల దేవాలయాల్లో హిందుత్వ బోధనకు సహకరించే భజనలు అనునిత్యం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా నవీన్, దుర్గా నాని, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘు లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలపై హింస లేని అనంతను తయారు చేయాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురము మేజర్ న్యూస్ : మహిళలపై హింస లేని అనంతను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళలపై జరిగే హింస వ్యతిరేక అంతర్జాతీయ పక్షోత్సవాలుకు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరిగే హింస వ్యతిరేక అంతర్జాతీయ పక్షోత్సవాలు నవంబర్ 25వ తేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆమె బాగుంటే అంతా బాగుంటుందని, మహిళలు మరియు బాలికలను రక్షించడం నవ సమాజ నిర్మాణానికి పునాది వంటిది అన్నారు. ఎక్కడైనా హింస జరిగితే ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ 100/112, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అనే నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళలు మరియు బాలికలపై జరిగే హింసను ఆపడానికి నేను సైతం అనే క్యాంపెయిన్ పై డిఆర్ఓ, పలువురు జిల్లా అధికారులు సంతకాలు చేశారు.

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఉత్తమంగా పనిచేసిన అధికారులకు అభినందనలు

ఎన్టీఆర్ భరోసా పథకం కింద నవంబర్ 30వ తేదీన పెన్షన్ల పంపిణీలో ఉత్తమంగా పనిచేసిన అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. నవంబర్ 30వ తేదీన మొదటి రోజు 98.29 శాతం పెన్షన్లు తాడిపత్రి మున్సిపాలిటీలో పంపిణీ చేసిన తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మొదటి రోజు 97.49 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవను శాలువా కప్పి ప్రశంసా పత్రాలను అందజేసి జిల్లా కలెక్టర్



అభినందించారు. అలాగే తాడిపత్రి మున్సిపాలిటీలో రెడ్డివారిపాలెం సచివాలయం పరిధిలో 21 పెన్షన్లను ఉదయం 6:30 గంటలకు వంద శాతం పంపిణీ చేసిన వార్డు రెవెన్యూ సెక్రెటరీ ఏ.ఉసేన్ పీరాను, మొదటి గంట సేపులో జిల్లాలో ఎక్కువ స్థాయిలో ఉదయం 6:30 గంటలకు పెన్షన్లను పంపిణీ చేసిన బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ సచివాలయం గ్రామ రెవెన్యూ ఆఫీసర్ తలారి యుగంధర్ ను శాలువా కప్పి ప్రశంసా పత్రం అందజేసి జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లాలో టూరిజం సర్క్యూట్స్ కు సంబంధించి అనంతపురం క్లస్టర్, తాడిపత్రి క్లస్టర్, కళ్యాణదుర్గం క్లస్టర్లను ఏర్పాటు చేయగా, అందుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తదనంతరం గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురంలో ఈనెల 4, 5 తేదీలలో నిర్వహించే రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ - 2024 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆ తర్వాత గతంలో గార్లదిన్నె తహసీల్దార్ గా, డ్వామాలో పనిచేసిన భరత్ కుమార్ గత శుక్రవారం క్యాన్సర్ తో మృతి చెందగా, ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, డిపిఎం ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి సంస్థ కేంద్రాలు, ఉపాధి కల్పనపై

# పార్లమెంట్లో వివరాలు కోరిన ఎంపీ

**అనంతపురం మేజర్ న్యూస్:** న్యూఢిల్లీలో సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, ఉపాధి కల్పన పై వివరాలను తెలియజేయాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని కోరారు. ముఖ్యంగా ఎంపీ
మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్థాపించబడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాల సంఖ్యను, రాష్ట్రల వారీగా, జిల్లాల వారీగా, వాటిని అమలు, రంగాలు గురించి తెలపాలని కోరారు.ప్రతి రాష్ట్రంలో, జిల్లా వారీగా, కార్యనిర్వహణలో ఉన్న సంఖ్యను వివరించాలని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో నైపుణ అభివృద్ధి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన లబ్ధిదారుల సంఖ్యను, ఉద్యోగాల నియామకాల వివరాలు, ఈ కేంద్రాల స్థాపన , నిర్వహణ కోసం ఖర్చు అయిన ఆర్థిక అంచనాలు, వాటి నిర్వహణ కోసం అనుసరించిన నిధుల సరఫరా విధానం, ప్రభుత్వ ఆర్థిక సహాయం, ప్రజా–ప్రైవేట్ భాగస్వామ్యం గురించి తెలియజేయాలని ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా, ఆంధ్ర ప్రదేశ్లో మరింత నైపుణ్య కేంద్రాలు స్థాపించడానికి ఎటువంటి ప్రతిపాదనలు ఉన్నాయా? ఉన్నాయంటే వాటి వివరాలు మరియు లేని పక్షంలో, దానికి కారణాలను తెలుపాలని కూడా కేంద్ర మంత్రి ఎంపీ కోరారు. ఎంపీ ప్రశ్నలకు కేంద్ర నైపుణ్య అభివృద్ధి మంత్రి జయంతి చౌదరి స్పందించి సమగ్ర వివరాలను వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019లో మార్గదర్శకాలు జారీ చేసిన తర్వాత, మంత్రిత్వ శాఖ 6 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలన స్థాపించిందన్నారు.రంగంలో నైపుణ్య మండళాలు వివిధ రాష్ట్రాలలో 202 అదనపు నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ను స్థాపించాయని, ఇవి వివిధ పరిశ్రమల రంగాలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో మాత్రమే, ఎస్ ఎస్ స శ్రేణిలో 8 నైపుణ అభివృద్ధి కేంద్రాల కార్యకలాపాలు ప్రారంభించాయని, ఇది రాష్ట్రం నైపుణ్యాభివృద్ధి పై ప్రేరణాత్మక దృష్టిని చూపుతుందని వివరణ ఇచ్చారు.36 రంగంలు నైపుణ్య మండళాలు పరిశ్రమ ఆధారిత సంస్థలుగా పనిచేస్తున్నాయని, మంత్రిత్వ శాఖతో కలిసి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అనుకూలం చేసుకుంటున్నాయని వివరించారు.
పచ్చరంగం ( గ్రీన్ సెక్టార్ ) నైపుణ్య క్లస్టర్లు విశేష విజయాలను సాధించిందని, సౌర శక్తి, గాలివాహక శక్తి, వ్యర్థ నిర్వహణ, గ్రీన్




హైడ్రోజన్, చిన్న హైడ్రో ప్రాజెక్టులలో 5,82,579 మందిని శిక్షణ ఇచ్చిందని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఇది ప్రధాన దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన కార్యక్రమాలతో అనుగుణంగా ఉంటుందని, ప్రత్యేకంగా గ్రీన్ హైడ్రోజన్ మిషన్, ఇది 6 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా ఉందన్నారు.ఇతర కార్యక్రమాలు కూడా, ఉదాహరణకు పి ఎం కె వి వై , పీఎం సూర్య ఘర్, ఇవి పచ్చరంగం ( గ్రీన్ సెక్టార్ ) రంగాలలో భారీ స్థాయిలో ఉపాధిని లక్ష్యంగా ఉంచాయని తెలిపారు.ఎంపీ జి. లక్ష్మీనారాయణ అనంతపురంలో శుభ్రశక్తి ( పునరుత్పాదక ఇంధన కేంద్రం) హబ్గా ప్రత్యేకంగా ప్రస్తావించగా, మంత్రి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 62 శాతం శుభ్రశక్తి సామర్థ్యాన్ని అందిస్తుందని, రెండు ప్రముఖ సౌర పార్కులను కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పచ్చరంగం ( గ్రీన్ సెక్టార్) సాంకేతికత శిక్షణ కార్యక్రమాలలో ముఖ్యమైన నాయకత్వాన్ని గుర్తించారు. అనంతపురం జిల్లాలో శుభ్రశక్తి రంగంలో నైపుణ్యాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో గ్రీన్ సెక్టార్ కౌన్సిల్ యొక్క పాత్రను పెంచే అవకాశాన్ని ముఖ్యంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, నమ్మదగిన స్థానిక సంస్థలతో కలసి, ఆనంతపూర్లో శుభ్రశక్తి కోసం నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ప్రతిపాదనను రూపొందించడానికి సహకరించాలని సూచన చేశారు. ఈ ప్రక్రియను పూర్తిచేసిన తర్వాత, మంత్రిత్వ శాఖ దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ శాఖ ద్వారా నైపుణ్యము మరియు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఉపయోగించుకున్న ట్లయితే దేశంలో జిల్లాలో ఎన్నో అవకాశాలు నిరుద్యోగులకు వస్తాయని, దీని ద్వారా జిల్లా బాగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.





# అవసరం లేనిచోట సిమెంట్ రోడ్లు నిర్మాణం

## –విభూదిపల్లిలో వెలుగు చూసిన వైనం

హిందూపురం మేజర్ న్యూస్:–పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి వల్ల అభివృద్ధి పనులు చేస్తుంటారు, ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణలో కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శ్రీకారం చుట్టారు, పనుల నిర్వహణలో ప్రభుత్వ ఆశయం ఒకలా ఉండగా, నాయకుల ఆశయం మరోలా ఉంటుంది అన్నదానికి నిదర్శనం హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీ విభూతి పల్లి గ్రామంలో ఇష్ట రాజ్యాంగ జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలు అద్దం పడుతున్నాయి. గ్రామంలో దాదాపు 400 కుటుంబాలు జీవిస్తున్నారు అయితే ఇప్పటికీ కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు లేక పోవడంతో మట్టి రోడ్లలో కాలం వెలిబుచ్చుతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే రోడ్లన్నీ బురద గుంతలగా తయారై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోకావాల్సిన పరిస్థితి దాపురించింది.ఎన్డీఏ ప్రభుత్వం రాకతో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడంతో ప్రజల ఎంతగానో హర్షం వ్యక్తం చేశారు .ప్రధానంగా తమ ప్రాంతాలలో సిమెంట్ రోడ్ ఏర్పాటు చేస్తారని వీభూది పల్లి ప్రజలు ఎంతగానో ఆశపడ్డారు, అయితే ప్రస్తుతం జరుగుతున్న సిమెంట్ రోడ్ నిర్మాణాలు వీరి ఆశలకు అడియాసలై విధంగా తయారయింది. నాయకుల స్వార్థంతో అత్యవసరమైన చోట సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయకుండా అనవుగానిచోట సిమెంట్ రోడ్లు ఏర్పాటు



చేశారని గ్రామములో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ నాయకుడేమో తన ఇంటికి వెళ్లే వైపు సిమెంట్ రోడ్డు నిర్మించుకోగా మరో నాయకుడేమో ఏకంగా తన మల్బరీ షెడ్ కు వెళ్లే రహదారిలో సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయడంతో వీరి ఇరువురి స్వార్థం ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం కోసం సిమెంట్ రోడ్లు మంజూరు చేస్తే అందుకు భిన్నంగా ఇరువురి నాయకుల స్వార్థం కోసం సిమెంట్ రోడ్లు మంజూరు చేసినట్లు అయిందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ప్రజల సౌకర్యార్థం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అధికారులు మద్దతు ఉంటే స్వార్థపరులకు ఎంతగానో ఉపయోగ పడతాయి అన్న దానికి నిదర్శనం , విభూతిపల్లెలో నిర్మించిన సిమెంట్ రోడ్లే నిదర్శనం అని చెప్పవచ్చు.ఇప్పటికైనా అధికారుల స్పందించి ఇలాంటి స్వార్థపరుల ఆటలకు అడ్డుకట్ట వేసి ప్రజల సౌకర్యార్థం కొరకు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేయండి

## – నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించండి – రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్: ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో ఎక్కడ చూసినా గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలువిచ్చల విడిగా రవాణా అవుతున్నాయని వీటివల్ల యువత పెడదోవ పడుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్క రామారావు, జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మమతా నాగిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,విలేకరులతో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొందు దొందేనని ఆరోపించారు, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి 6 నెలలు అయినప్పటికీ సక్రమంగా ఒక పథకం కూడా అమలు చేయడంలేదని తెలిపారు. ఇక కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా అలానే ఉందని పెత్తందారులకు కీలుబొమ్మగా మారి సామాన్య ప్రజలను నడ్డి విరుస్తున్నారని విమర్శించారు.ఆర్థిక నేరస్తుడిగా ముద్రపడిన ఆదానికి తొత్తుగా మారి ప్రతి రంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు.అవినీతి అక్రమాలలో కూరుకుపోయిన ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.భారతదేశంలో అవినీతి




సామ్రాజ్యాన్ని ఏలుతున్న ఆదానిపై తక్షణం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు ముందు వివిధ సంక్షేమ పథకాలతో పాటు ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం వాటి గూర్చి పట్టించుకోవడం లేదన్నారు. బాగా చదివిన యువత ఉద్యోగ అవకాశాలు లేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు నిరుద్యోగస్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి లేనియెడల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, లేపాక్షి అధ్యక్షులు పఠాన్ సదురుద్దీన్ ఖాన్, బాలకృష్ణ యాదవ్ , కలీం, తన్వీర్, మోహన్ తదితదితర ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.20,116లు విరాళం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణములో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సి లక్ష్మీనారాయణ త నవంతుగా రూ.20,116లు విరాళంగా కమిటీ సభ్యులు అందజేశారు. సోమవారం సాయంత్రం జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా, నిర్మాణం పూర్తయ్య దశలో కూడా అందజేస్తానని తెలిపారు. తదనంతరం ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచి సముద్రం చెందిన వ్యాపారవేత్త సదాశివరెడ్డి, సీనియర్ రిపోర్టర్ రాంప్రసాద్, లేపాక్షి



పాత్రికేయుల బృందం పాల్గొన్నారు.

# మందకృష్ణను టార్గెట్ చేసి విమర్శించడం సమంజసం కాదు

### – సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టిన వారిపై సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

### – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగపై హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన మాలల సింహ గర్జన సభకు హాజరైన మాల ఎమ్మెల్యేలు, మాల నేతలు విమర్శించడం సిగ్గుచేటని ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ విమర్శించారు. సోమవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారు శంకర్ మాట్లాడుతూ మాలల సింహ గర్జన అని సభ పెట్టుకొని మాలలకు జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడకుండా కేవలం మందకృష్ణ మాదిగని టార్గెట్ చేసి, ఆయనను విమర్శించడం సమంజసం కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యతిరేక తీర్పు ఇచ్చిందని మాట్లాడడం కోర్టు ధిక్కారము అవుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టిన వారిపై కోర్టు సుమోటోగా కేసు స్వీకరించి ఆ వక్తలను తక్షణ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అత్యధిక జనాభా కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో మాదిగల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే నాగరాజు మాదిగలకు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఎస్సీ వర్గీకరణ అంశం ఉన్నప్పటికీ ఆ మేనిఫెస్టోతో ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాదిగ ఓటర్లను నమ్మించి, ఓట్లు వేయించుకొని గెలిచిన ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు మాదిగల ఆకాంక్ష అయిన వర్గీకరణను అడ్డుకోవడమనేది మాదిగ జాతికి నమ్మక తలపెట్టడమే అన్నారు. ఎమ్మెల్యే వివేక్ తన స్వార్థ బుద్ధితో మంత్రి పదవి కోసం మాలల్ని పావుగా వాడుకుంటున్నాడని అన్నారు. స్వార్థపరులైన మాల నేతలు మాదిగలపై రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి మాల మాదిగలకు తగాదాలు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, ఆర్. శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

# 10న చలో విజయవాడకు తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు చేపట్టిన మాదిగల కృతజ్ఞతాయాత్ర ఈనెల 10న విజయవాడలో ఐలాపూర్ కన్వెన్షన్ హాల్లో ముగింపు సభ జరగనుందని, ఈ సభకు భారీ ఎత్తున మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో విజయవాడ కరపత్రాలు ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞత యాత్ర చేపట్టామని, గత ఎన్నికల్లో రాష్ట్ర నాయకులు మద్దతు మేరకే తెలుగుదేశం పార్టీ లో గెలుపొందిన మాదిగ ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఘన సన్మానం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేపల్లి రామాంజనేయులు, వాల్మీకి సేవాదళ్ నాయకులు బుల్లెట్ లింగమయ్య ,రాష్ట్ర కన్వీనర్ రజినీకాంత్ జిల్లా పట్టణ అధ్యక్షులు సి ఓబులేసు, నరసింహుడు, మల్లేష్ ,నాగరాజు, వెంకట్రాముడు, ఎంఎస్ఎఫ్ గుమ్మడి, జిల్లా కన్వీనర్ ఆదిశేషు, చిరంజీవి ,సుమన్ ,భార్గవ్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తాం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణములో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి హిందూపురం పులి పోట్లా శ్రీనివాస్ తన వంతుగా 5000 ఇటుకలు, 50సిమెంట్ బస్తాలు నా వంతు విరాళంగా అందిస్తానని తెలిపారు. సోమవారం సాయంత్రం జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా, నిర్మాణం పూర్తయ్య దశలో కూడా సహాయసహకారాలు అందజేస్తానని తెలిపారు. తదనంతరం ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి పాత్రికేయుల బృందం పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా భవాని దేవాలయంలో చండీహోమ మహోత్సవం

**– డిసెంబర్ 5, 6వ తేదీలలో సప్తమి వార్షికోత్సవ వేడుకలు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయం వద్ద వెలసిన శ్రీ చక్ర సహిత శ్రీశ్రీశ్రీ దుర్గ భవాని దేవాలయ సప్తమి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహా చండి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ, భక్తమండలి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం శ్రీ శ్రీ దుర్గ భవాని విలేకరులకు పూజా కార్యక్రమాలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. దేవాలయ సప్తమి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చండీ హోమ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. 2024 డిసెంబర్ 5, 6వ తేదీలలో రెండు రోజులపాటు పూజా కార్యక్రమాలు జరపనున్నట్లు వెల్లడించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం మార్గశిర శుద్ధ చవితి డిసెంబరు 5వ తేదీ గురువారం నుంచి శుద్ధ పంచమి 6వ తేదీ శుక్రవారం వరకు ఏడేళ్ల పాటు శ్రీ దుర్గా భవాని అమ్మవారు భక్తులకు కొంగు బంగారంగా విరాజుల్లుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారి సప్తమి వార్షికోత్సవాన్ని వేడుకగా నిర్వహించనున్నట్లు వివరించారు. పూజా కార్యక్రమాలు రెండు రోజులపాటు జరగనున్నట్లు డిసెంబర్ 5 వ తేదీ శుద్ధ చవితి గురువారం సాయంత్రం 5 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారాధన, కలశ స్థాపన, గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, రాత్రికి అల్పాహారం ఉండునని తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ శుద్ధ పంచమి శుక్రవారం సూర్యోదయానికి పూర్వం అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విశేష ద్రవ్యములతో అభిషేకం జరుగునని చెప్పారు. అనంతరం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ



మల్లేశ్వర స్వామివార్లకు రుద్రాభిషేకం, చండీ హోమం, అర్చన, తదుపరి ఉదయం 9 గంటలకు అమ్మవారికి విశేష అలంకారం, పూర్ణహుతి, శ్రీ భవాని అమ్మవారికి కుంభాభిషేకం, తదనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి మహా మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాల వితరణ ఉండునని తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన సంతర్పణ, సాయంత్రం 4.45 నిమిషములకు శ్రీ దుర్గా భవాని దేవి ఉత్సవ విగ్రహ గ్రామోత్సవం వేడుకగా జరపనున్నట్లు చెప్పారు. ఈ దైవిక కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు కుజదోష, కాలసర్ప, రాహు కేతు దోష నివృత్తి జరుగునని గుర్తు చేశారు. అమ్మవారి సప్తమి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగే చండీ హోమ మహోత్సవ పూజా కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని, అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం అందుకోవాలని శ్రీ దుర్గా భవాని దేవాలయ కమిటీ, భక్తమండలి పిలుపునిచ్చారు.

# హంద్రీనీవా, కృష్ణ జలాలతో నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపుతాం

**– గొల్లపల్లి పంపు హౌస్ వద్ద కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల**

మడకశిర, మేజర్ న్యూస్ :హంద్రి నీవా కృష్ణ జలాలతో నియోజకవర్గంలో ఉన్న మొత్తము 208 చెరువులకు నీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. మండల పరిధిలోని గొల్లపల్లి పంప్ హౌస్ వద్ద హంద్రి నీవా బ్రాంచికెనాల్ కాలువను ఇంజనీర్ల తో కలసి సోమవారం వారు పరిశీలించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ,గత తెదేపా ప్రభుత్వ హయంలో మడకశిర వరకు కృష్ణ జలాలు తీసుకురావడం జరిగిందన్నారు. కానీ 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాతః ఐ దేళ్ల పాలనలో హంద్రీనీవా కాలువలో ఉన్న పూడిక మట్టిని కానీ, కంప చెట్లను తీసిన పాపానా పోలేదన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఏ ఇతర చెరువులకు హంద్రి నీవా కృష్ణ జలాలను నింపకుండా గత వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పలమనేరు తిప్పే స్వామి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు నింపిన తరువాతే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని కానీ ఏ ఒక్క చెరువుకి నీరు నింపే ప్రయత్నం కూడా చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి నియోజకవర్గం అభివృద్ధి పనులు



చురుగ్గా నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కె నాల్ ధ్వారా నియోజక వర్గ చివరి ప్రాంతమైన అమరాపురం మరియు ఆగళి చెరువులకు కృష్ణ జలాలు చేరేలా పనులు వేగవంతం చేయాలని నియోజకవర్గంలోని ఉన్న అన్ని చెరువులలో నీటిని నింపి నియోజక వర్గ రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హంద్రీనీవా ఇంజినీర్లు, మండల కన్వీనర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**– రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో ఎక్కడ చూసినా గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలువిచ్చల విడిగా రవాణా అవుతున్నాయని వీటివల్ల యువత పెడదోవ పడుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్క రామారావు, జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మమతా నాగిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం అయ్యారని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్థిక నేరస్తుడిగా ముద్రపడిన ఆదానికి తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆదానిని వెంటనే అరెస్ట్ చేయాలని కేంద్ర



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ, అసెంబ్లీ కాంగ్రెస్ యువజన అసెంబ్లీ ప్రెసిడెంట్ ఏహెచ్ అంజి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలింపును ఆపాలి

అమడగూరు, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతి కి తరలింపు ఆపాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామనాథరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మున్నా, రామచంద్ర లు మాట్లాడుతూ దేశంలో గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి వాటి సంఖ్య 43 నుంచి 28 కుదించాలని, అలాగే రాష్ట్రంలో కూడా నాలుగు గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తున్నారని అందులో భాగంగా అమరావతికి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించడాన్ని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకురాలు శివమ్మ, ఉత్తన్న, సత్యప్ప, శేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1987 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వపు విద్యార్థులు సత్య సాయి జిల్లా లేపాక్షి లోని ఓ ఆల యంలో పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. త్వరలోనే ఆమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు ఉపాధ్యాయులు తోను విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు.

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై గోపి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్,క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, సైబర్ క్రైమ్, డ్రగ్స్, ట్రాఫిక్ , గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమిదాబి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన డబ్బులు అడిగితే దూషణలకు దిగుతున్నారు

**– జిల్లా ఎస్పీని కలిసిన బాధితులు – జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ఆవేదన**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అప్పుగా ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వమని అడిగితే పరుష పదజాలంతో తమను దూషిస్తున్నారంటూ నగరానికి చెందిన బాధితులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో నగరానికి చెందిన హొసూరు మల్లికార్జున, హొసూరు రాజేశ్వరి, హొసూరు రాఘవేంద్ర, హొసూరు మంజుల ఒకే కుటుంబానికి చెందిన వీరు ఇంటి నిర్మాణం కోసం 8 కోట్ల మేర తమ వద్ద అప్పులు చేశారని వారు వాపోయారు. తాము అందించిన డబ్బులను తిరిగి ఇవ్వమని అడిగిన నేపథ్యంలో తమ స్థిరాస్తులను అమ్మిన తరువాత డబ్బులను తిరిగి ఇస్తామంటూ తమకు హామీ ఇచ్చారని వారు తెలిపారు. స్థిరాస్తి అమ్మకానికి వచ్చిన నేపథ్యంలో తాము అడిగినందుకు తమపై పరుష పదజాలంతో నోటికొచ్చినట్లు దూషిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసి తమ బాధను తెలుపుకున్నారు. తమకు న్యాయం చేయమని వారు వాపోయారు.



# సంతానం లేని జంటలు తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డాక్టర్ తస్విన్ కౌర్ ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్, IVF & రిప్రొడక్టివ్ మెడిసిన్ స్పెషలిస్ట్, మాత్రికాస్ ఫెర్టిలిటీ సెంటర్, అనంతపురం అర్హతలు: MBBS, DGO, MRCOG, FMAS, FRM (ఫెలోషిప్ ఇన్ రిప్రొడక్టివ్ మెడిసిన్) డా. తస్విన్ కౌర్ అనంతపురంలోని మాత్రికాస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో అత్యంత నైపుణ్యం కలిగిన ప్రసూతి వైద్యుడు, గైనకాలజిస్ట్ మరియు రిప్రొడక్టివ్ మెడిసిన్ నిపుణురాలు. ఆమె MBBS, DGO, MRCOG, FMAS మరియు (ఫెలోషిప్ ఇన్ రిప్రొడక్టివ్ మెడిసిన్)తో సహా ఆకట్టుకునే విద్యా నేపథ్యాన్ని కలిగి ఉంది. ఇటీవల, ఆమె రాయల్ కాలేజ్ ఆఫ్ లండన్ నుండి రాయల్ కాలేజ్ ఆఫ్ అబ్స్టెట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్ యొక్క ప్రతిష్టాత్మక సభ్యత్వాన్ని సాధించింది, ఇది ప్రసూతి మరియు గైనకాలజీ రంగంలో ఆమె అసాధారణ నైపుణ్యం మరియు అంకితభావానికి నిదర్శనం. అనంతపురం జిల్లా నుంచి ఈ విశిష్ట డిగ్రీని పొందిన మొదటి వ్యక్తి కూడా. సంతానం లేని జంటలు తమ తల్లిదండ్రుల కలలను సాధించడంలో సహాయం చేయడంలో డాక్టర్ కౌర్ చాలా మక్కువ చూపుతున్నారు. ప్రత్యేకమైన సంరక్షణ అందుబాటులో లేకపోవడం వల్ల ఏ జంట కూడా వంధ్యత్వానికి గురికాకూడదని ఆమె గట్టిగా నమ్ముతుంది. రిప్రొడక్టివ్ మెడిసిన్‌లో తన నైపుణ్యం ద్వారా, డాక్టర్ కౌర్ , అధునాతన రోగనిర్ధారణ విధానాలు మరియు వ్యక్తిగతీకరించిన కౌన్సెలింగ్‌తో సహా అనేక అధునాతన సంతానోత్పత్తి చికిత్సలను అందిస్తుంది. వంధ్యత్వ సవాళ్లను అధిగమించడానికి సరైన సంతానోత్పత్తి నిపుణుడిని కనుగొనడం కీలకమని ఆమె నొక్కిచెప్పారు, సరైన మార్గదర్శకత్వం మరియు చికిత్స ఒక జంట యొక్క పేరెంట్‌హుడ్ ప్రయాణంలో అన్ని తేడాలను కలిగిస్తుంది.

డాక్టర్. కౌర్ ప్రఖ్యాత వైద్య పాఠ్యపుస్తకాలలో అనేక అధ్యాయాలను కూడా రచించారు, ఆమె రంగంలోని అకడమిక్ ల్యాండ్‌స్కేప్‌కు దోహదపడింది. సాహిత్యానికి ఆమె చేసిన రచనలు ప్రసూతి శాస్త్రం, స్త్రీ జననేంద్రియ శాస్త్రం మరియు పునరుత్పత్తి వైద్యంలో జ్ఞానాన్ని పెంపొందించడానికి ఆమె అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమెకు



"రైజింగ్ IVF స్టార్ ఆఫ్ సౌత్" అవార్డు లభించినప్పుడు ఆమె శ్రేష్ఠత పట్ల ఉన్న అంకితభావం ఇటీవల గుర్తించబడింది, ఇది ప్రతిష్టాత్మకమైన పురస్కారం, సహాయ పునరుత్పత్తి రంగంలో ఆమె పెరుగుతున్న ప్రభావాన్ని మరియు విజయాన్ని నొక్కి చెబుతుంది. తన క్లినికల్ పనితో పాటు, పేద మరియు వెనుకబడిన వారికి సరసమైన మరియు అధిక-నాణ్యత సంతానోత్పత్తి సంరక్షణను అందించడానికి డాక్టర్ కౌర్ చాలా నిబద్ధతతో ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అన్ని జంటలకు ప్రత్యేకమైన పునరుత్పత్తి చికిత్సలను అందుబాటులోకి తీసుకురావాలని ఆమె లక్ష్యంగా పెట్టుకుంది, తల్లిదండ్రుల కలలను సాధించే అవకాశం ఎవరికీ నిరాకరించబడదని నిర్ధారిస్తుంది. డాక్టర్ కౌర్ కరుణ, సాక్ష్యం-ఆధారిత సంరక్షణను అందిస్తూనే ఉన్నారు మరియు అనంతపురంలోని మహిళలు మరియు కుటుంబాల కోసం ఆరోగ్య సంరక్షణ ఎంపికలను మెరుగుపరచడానికి అంకితభావంతో ఉన్నారు. ఆరోగ్యవంతమైన జీవితాలను గడపడానికి మరియు వారి తల్లిదండ్రుల కలలను సాధించడానికి అవసరమైన జ్ఞానం, మద్దతు మరియు చికిత్సలతో ప్రతి రోగిని శక్తివంతం చేయడం ఆమె దృష్టి పెట్టారు.




## యువజన కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి హాజరైన అఖిల భారత యువజన కాంగ్రెస్ నేతలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు గోగుల మూర్తి అధ్యక్షతన జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన రెడ్డి, ఐ.వై.సి. యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మమత నాగిరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంఛార్జి కిషోర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలకు, నాయకులకు యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసే దిశగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశా దేశానిర్దేశం చేశారు. కేంద్రంలో రాకముందు వచ్చినటువంటి హామీలను మరిచి బిజెపి ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం యువతకు మద్యానికి బానిసలు చేస్తూ, ఉద్యోగాలు మరిచి డ్రగ్స్ కు అలవాటు పడేలా చేస్తున్న కేంద్ర వైఖరి పై మండిపడ్డారు. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అదానిని అరెస్టు చేయాలని మధ్య నీషేధించాలని డ్రగ్స్ను నిర్మూలించాలని నినాదాలు చేస్తూ అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు రికార్డులతో నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి రాయల్, ప్రసాద్ రెడ్డి, షఫీ, రామాంజనేయులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ



పరిగి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారి ఆదేశాల మేరకు పరిగి ఇండియన్స్ డిజైన్ గార్మెంట్ ఫ్యాక్టరీ సంస్థ ఆధ్వర్యంలో గార్మెంట్ లో పని చేసే మహిళలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ డిజైన్స్ ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ డా.కె.యాస్మిన్, డి జి యం సురేష్, యస్.యచ్, ఆర్.యం గంగాధర్, పరిగి పిహెచ్‌సి డాక్టర్ నవీన మరియు వన్నప్ప సిబ్బంది గార్మెంట్ ఫ్యాక్టరీ మహిళలు తదితరులు. పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతికి నివాళులర్పించిన డిప్యూటీ తహశీల్దార్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని గునిపల్లి గ్రామపంచాయతీ లో గ్రామ సహాయకుడు పనిచేస్తున్న వెట్టి తిప్పన్న అనారోగ్య కారణంగా సోమవారం మృతి చెందడంతో బుక్కపట్నం డిప్యూటీ తాసిల్దార్ నరసింహుల రెవిన్యూ సిబ్బంది భౌతికాయానికి నివాళులర్పించారు.



## గుడిబండ ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



గుడిబండ మండలం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ ప్రజల సమస్యల పరిష్కారానికేనని గుడిబండ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. అనంతరం ప్రజా దర్బార్ కు విచ్చేసిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతి పత్రాలను జోరు వానలోనే వర్షాన్ని కూడా లెక్కచేయకుండా స్వీకరించి అందులోని పెన్షన్ మంజూరు కొత్త ఇల్లు త్రాగునీరు సాగునీరు వన్ బి అడంగల్ ఈ పాసు పుస్తకం,విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చాయని వీటిని పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పాదయాత్ర ద్వారా శబరిమలైకు బయలుదేరిన భక్తుడు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని చిన్న బోయినపల్లి చెందిన విశ్వనాథ్ అనే అయ్యప్ప స్వామి మాల ద్వారా ధరించిన స్వామి పాదయాత్ర ద్వారా శబరిమలైకు సోమవారం బయలుదేరారు వారు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా స్వామి దర్శనం చేసుకోవాలని భక్తులందరూ కలిసి వెళ్తున్నామని తెలియజేశారు విశ్వనాథ్ స్వామి తో పాటు నల్లగుట్టపల్లి రామచంద్ర గురుస్వామి పాదయాత్ర భక్తుడికి సుఖంగా ప్రయాణం జరగాలని ఆశీర్వదించారు.

## ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలి

### ట్రెజరీ డైరెక్టర్ ను కలిసిన ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా ఎపి ఎన్జీజిఓ అసోసియేషన్ ఆద్వర్యం లో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్స్ ఆఫీసర్ అయిన మోహన్ రావు ని కలిసి మన ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బకాయిల గురుంచి చర్చించడం జరిగినది. ముక్యంగా సరండర్ లీవులు , 3 విడతల డిఏ బకాయిలు , జిపిఎఫ్ బకాయిలు , రిటైర్మెంట్ అయిన వారికి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బి. చంద్రశేఖర రెడ్డి , డి.చంద్రమోహన్ , జిల్లా కోశాధికారి ప్రవీణ్ కుమార్ , జిల్లా జాయింట్ సెక్రటరీ జి . మహేశ్వర రెడ్డి గార్లు పాల్గొన్నారు .

## మందకృష్ణను విమర్శించే అర్హత వారికి లేదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యబద్ధంగా 30 ఏళుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణను విమర్శించే అర్హత మాల సామాజికవర్గ నాయకులకు లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మందకృష్ణ ఒకవైపు ఉద్యమాలతో పాటు మరోవైపు ప్రజలు, సమాజానికి ఉపయోగపడే ఎన్నో పథకాలు ప్రభుత్వం అమలు చేయించేలా కృషి చేశారన్నారు. ఆయన ఆలోచన, చొరవ తోనే ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులకు పింఛన్ సొమ్ము పెంచిందని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగలే కాకుండా మిగిలిన అన్ని కులాలు జనాభా దామాషా ప్రకారం తీసుకుందామని, రిజర్వేషన్లు పంచుకుందామని, మందకృష్ణ గత 30 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు ఫలితంగా చివరకు సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణ సమంజసమని తీర్పునిచ్చిందన్నారు. కేవలం మందకృష్ణను విమర్శించి కాలాన్ని వృధా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించిన

# విశ్వంభర జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి

## నారాయణ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్ అరికట్టాలి.. ఎస్ఎఫ్ఐ

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి..**

**కార్పొరేట్ విద్యాసంస్థలు మాఫియా నివారించాలి..**

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా ముందస్తుగా అడ్మిషన్ చేస్తున్న నారాయణ విద్యాసంస్థలు సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంతపురం జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షుడు సిద్దు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా అనంతపురం నగరంలో ఉన్నటువంటి విశ్వంభరా కళాశాలలో ఇంటర్ అడ్మిషన్స్ నిర్వహించడం కోసం డిసెంబర్ 8వ తేదీ ప్రవేశ పరీక్షలు నిర్వహించడం కోసం విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా నారాయణ, చైతన్య విద్యాసంస్థలకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవనే విధంగా ప్రభుత్వ నిబంధనలు ఏ మాత్రం లెక్క చేయకుండా 2025-26 విద్యా సంవత్సరం సంబంధించిన ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ముందస్తుగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సమస్యపై జిల్లా ఆర్ఐఓ వెంకటరమణా నాయక్ స్పందించాలి. పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతున్న సమయంలో నారాయణ, చైతన్య విద్యాసంస్థల



పరీక్షలపై శ్రద్ధ చూపకుండా విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేసే అంశంపై ప్రధానంగా లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు రాయక ముందే విద్యా సంవత్సరం ముగియకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థి నుంచి 5500 నుంచి 10,500 వరకు వసూలు చేయడం ప్రారంభించారు. ఒకవేళ విద్యార్థులు అడ్మిషన్ అవ్వడానికి మొగ్గ చెప్పకపోతే పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, తల్లిదండ్రులను ఇన్ డైరెక్ట్ గా మానసికంగా ఒత్తిడి గురి చేయడం ప్రారంభిస్తున్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు కార్పొరేట్ రంగుల ప్రపంచం చూపించి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేయడం కోసం డబ్బులే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్న నారాయణ, చైతన్య విద్యాసంస్థలపై జిల్లా ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ స్పందించాలి. పదో తరగతి చదువుతున్న విద్యార్థుల దగ్గరికి ఆర్ఐఓ ప్రత్యేక కమిటీ వేసి విద్యార్థులతో మాట్లాడి ఏ పాఠశాల అయితే పదో తరగతి అడ్మిషన్ల కోసం విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారో అలాంటి నారాయణ చైతన్య విద్యాసంస్థలు సీజ్ చేయాలని, అదేవిధంగా కార్పొరేట్ విద్యాసంస్థల విద్య మాఫియాను అరికట్టాలి నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ చేస్తున్నటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష కోసం డబ్బులు వసూలు చేసినటువంటి విశ్వంభర కళాశాల సీజ్ చేసి ఎనిమిదో తేదీ పరీక్ష అటుకోవాలని ఆర్ఐఓ ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పరమేష్ హెచ్చరించారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే ఉపసంహరించుకోవాలి : సీపీఐ

**కూడేరు, మేజర్ న్యూస్ :** పెంచిన విద్యుత్ చార్జీలును వెంటనే ఉపసంహరణ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ తాలూక కార్యదర్శి జె మల్లి కార్జున మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, గృహ అవసరాలకు బిగించే స్మార్ట్ మీటర్ల ప్రక్రియను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాలకు వాడే వినియోగ విద్యుత్ దారులపై అధనపుభారము 7192 కోట్లు రూపాయలు ఏ విధంగా కరెంట్ బిల్లులు కడతార, ఒకసారి పునరాలోచించుకోవాలి, ఎందుకనగా గత ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్తు పెంచడం జరిగింది ఆ సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న ఈకూటమి ప్రభుత్వం ఆరోజు పేదలకు ప్రజలకు అనేక సందర్భాల్లో మాట ఇవ్వడం జరిగింది మేము అధికారంలోకి వస్తే పెంచిన చార్జీలు తగ్గిస్తాము, భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచమని చెప్పడం జరిగింది. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా గత ప్రభుత్వం విధానాల వల్ల మేము కరెంటు చార్జీలు పెంచుతున్నామని ఈ నెల నుంచి 2026 నవంబర్ వరకు ఈ మొత్తాన్ని చెల్లించాలని యూనిట్ కు92, పైసలువరకు భారం పడుతుంది కావున ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు



పునరాలోచించుకోవాలి ఇప్పటికే పేద ప్రజలు కరెంటు బిల్లులు కట్టలేక అష్ట కష్టాలు పడి నెలనెలా బిల్లు కట్టలేక విద్యుత్ అధికారులతో ఇబ్బందులు జరుగుతున్నది, ఇప్పటికైనా ఆలోచన చేసి ఈ సర్దుబాటు చార్జీలని ప్రభుత్వం భరించాలి, గృహలకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కూడా ఆపాలి లేకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అద్వర్యలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారము చూడతామని ప్రభుత్వానికి హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, రమణప్ప, మండల కార్యదర్శి నారాయణమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు మలారాయుడు, సహాయకార్యదర్శి మంచినీళ్ళ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల వేళకు ఆర్టీసీబస్సులు నడపాలి

## ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

**ఆర్టీసీ డీఎం శ్రీనివాస్ రావుకు వినతి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లోని వివిధ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల వేళలకు బస్సులు నడపాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శశికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఏఐఎస్ఎఫ్ నాయకుల తో కలిసి డిపో మేనేజర్ శ్రీనివాస్ రావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. సమయానుకూలంగా బడి బస్సు లేక చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి దాపురిస్తోందన్నారు. గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్ని ధర్నా కార్యక్రమాలు చేసినా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు. నిరుపేద పిల్లలంటే అంత అలుసు ఎందుకని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉదయం 7గంటలకు ఇల్లు వదిలి పాఠశాలలకు బయలుదేరితే , తిరిగి ఇంటికి చేరుకునేలోగా రాత్రి 7 లేక 8 గంటలు అవుతుందన్నారు. 10వ తరగతి పరీక్షలు ఇంక ఎంతో దూరంలో లేవని గుర్తు చేశారు. పాఠశాలల్లో తరగతులు



జరిగే వేళల కంటే బస్సుల కోసం పడిగాపులు కాసే సమయమే రెట్టింపు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలా అయితే పేద విద్యార్థులు చదవడానికి సమయం ఎక్కడ కుదురుతుందని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు గాని , అధికారులు గాని , ఆర్టీసీ సంస్థ గాని గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలు , మండలాల్లో ఉన్న పాఠశాలలకు వచ్చి చదవడానికి విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఒక్క క్షణం ఆలోచించాలన్నారు. ఇందులో విద్యార్థినులు(బాలికలు) పడే అవస్థలు వర్ణనాతీతం అన్నారు.కావున పేద విద్యార్థులను ముఖ్యంగా 10 వ తరగతి విద్యార్థినీ ,విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల వేళలకు అనుగుణంగా బడి బస్సులు నడపాలని కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అభిషేక్, మున్నా , ప్రదీప్ , భీమేష్ , జగదీష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో జై భీమ్రావు భారత్ పార్టీ గిరిజన యువ నాయకుడు రమావత్ చందు నాయక్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రజాసేవలో జై భీమ్రావు భారత్ పార్టీ గిరిజన యువ నాయకుడు రమావత్ చందు నాయక్ దూసుకుపోతున్నారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. సోమవారం సాయంత్రం నిరాశ్రయులకు, అనాధ పిల్లలకు చెల్లి నుండి ఆరోగ్యం కాపాడుకోవడం కోసం స్వెటర్లు పంపిణీ చేశారు. తీవ్రమైన చలిని తట్టుకునేందుకు ఈ స్వెటర్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. మరింత మందికి దుప్పట్లు స్వెటర్లు పంపిణీ చేయనున్నట్లు రామావత్ చందు నాయక్ తెలిపారు.

# వర్షం నీటితో లీకేజ్ అవుతున్న నాగిరెడ్డిపల్లి ముత్యాలమ్మ దేవాలయం పైకప్పు పనులు ప్రారంభం





**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ ఆలయం గర్భగుడి గత కొన్ని సంవత్సరాలుగా పాతబడి వర్షం నీటితో ఆలయమంత లీకేజ్ ఉండడంతో ఈ ఆలయం విషయంపై, ఎస్సీ కాలనీ పెద్దలు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ను కలిసి ముత్యాలమ్మ ఆలయం స్థితిగతులపై తెలియజేశారు. వెంటనే పయ్యావుల శ్రీనివాసులు స్పందించి దేవాలయం పనులను చేపట్టాలని, అందుకు కావలసిన సౌకర్యములు సమకూర్చారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో సోమవారం సిమెంట్ కాంక్రీట్ స్లాప్ ఫ్లోరింగ్ పనులను ఆలయ గర్భగుడి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పి నాగిరెడ్డిపల్లి అంబేద్కర్ కాలనీ ప్రజలు పయ్యావుల సోదరులకు, గుండారపు శ్రీధర్ చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఎర్రి స్వామి మాట్లాడుతూ తాతల నాటి కాలంలో నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయం గర్భగుడి అధ్వానంగా తయారు కావడంతో దీనిని గమనించిన కాంక్రీట్ పనులు చేపట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవకు, పయ్యావుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికు అంబేద్కర్ కాలనీ పెద్దలు తరఫున తెలుగుదేశం యువ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, అంకె రామాంజినేయులు, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, హరి, రవి, వేణు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఎరువులు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు : మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఎరువుల దుకాణ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎరువులు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శుభకర్ హెచ్చరించారు. సోమవారం ఏవో శుభకర్ పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలకు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా జువారి ఫామ్ హబ్ లిమిటెడ్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ అనుమతులు, పత్రాలు లేకుండా విక్రయాలు జరుగుతున్న ఎరువుల నిల్వలను గుర్తించారు. రూ.1,36, 401ల విలువైన ఎరువుల అమ్మకాలు జరుపుకుండా నిలిపివేశారు. అనుమతులు లేకుండా ఎలాంటి ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అమ్మితే ఎవరిని ఉపేక్షించేది లేదని సూచించారు. అలాంటివారు చట్టపరమైన చర్యలను ఎదురుకోక తప్పదని హెచ్చరించారు. విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రబీ సీజన్లో పప్పు శనగ, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు డిసెంబర్ 15 తేదీలోపు ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా తమ గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# 10 యాక్షన్ ప్లాన్‌లో సెలవులకు సెలవు..

- సంక్రాంతి సెలవుల తర్వాత అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సూచన..
- ఆదివారం కూడా తరగతులు నిర్వహించాలనడం పై పెదవి విరపు..
- 100 రోజుల యాక్షన్ ప్లాన్ సవరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ డిమాండ్..
- సెలవు లేకపోతే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని పెంచుతుంది..
- గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ పట్ల ఉపాధ్యాయ వర్గాలు పెదవిరుస్తున్నాయి. ఈ యాక్షన్ ప్లాన్ ను సవరించాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర విద్యా శాఖకు విన్నవిస్తున్నాయి. కనీసం విశ్రాంతి, ఆటవిడుపు లేకపోతే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారని, కార్పొరేట్ వ్యవస్థలో ఇలాంటి వ్యవహారాన్ని ఇప్పటికే చూస్తున్నామని కూడా వారు చెబుతున్నారు. సృజనాత్మకత దెబ్బతినడమే కాకుండా విద్యార్థులు బట్టీకే పరిమితం అవుతారని కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం, పండగ రోజులు మినహాయించి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సమన్వయం కు ప్రాధాన్యత ఇస్తూ యాక్షన్ ప్లాన్ ఉంటే మంచి ఫలితాలు వస్తాయని తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నారు. మరి సెలవులకు సెలవు చెబుతూ రాష్ట్ర విద్యాశాఖ రూపొందించిన యాక్షన్ ప్లాన్ లో సవరణలు ఉంటాయా లేదా వేచి చూడాలి. మరోసారి పునరాలోచన చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా మరింత మెరుగైన యాక్షన్ ప్లాన్ తీసుకువస్తుందా..?

**100 రోజుల యాక్షన్ ప్లాన్ సవరించాలి ఏపీటీఎఫ్ డిమాండ్**

పదవ తరగతి విద్యార్థుల కొరకు రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ పూర్తి అసంబద్ధంగా అశాస్త్రీయంగా ఉంది ఆదివారం రోజు కూడా విశ్రాంతి లేకుండా తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది .కావున సెలవు దినములలో ఆదివారం రోజున తరగతులు నిర్వహించడం సరైనది కాదు. ఉపాధ్యాయులకు స్వేచ్ఛను ఇస్తూ ఈ యాక్షన్ ప్లాను స్థానికంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి రూపొందించుకునే విధంగా ఉండాలి ఇంకను అనేక పాఠశాలలో సిలబస్ పూర్తికానందున ఈ యాక్షన్ ప్లాన్ సంక్రాంతి సెలవుల తర్వాత రూపొందిస్తే బాగుంటుందని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ ఏపీ టిఎఫ్ తరపున సూచించారు.

**సెలవు లేకపోతే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని పెంచుతుంది..**

**గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్..**

విద్యాశాఖ కమిషనర్ విడుదల చేసిన 10వ తరగతి వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఉదయం గంట సాయంత్రం గంట అదనంగా పనిచేస్తూ ఆదివారం కూడా రెండు పూటలా రెండు సబ్జెక్టులు పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీనిని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జల శివయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేగవత్ రవీంద్రనాథ్ తీవ్రంగా వ్యతిరేకించారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా అదనపు సమయం పని చేయడంలో ఎటువంటి సందేహం లేదు. ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ.. విద్యార్థుల ఉపాధ్యాయుల మానసిక ఒత్తిడి తగ్గించడం కోసం ఆదివారం సెలవు దినంగా పాటిస్తే బాగుంటుంది. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 5 వరకు సోమవారం నుండి శనివారం వరకు విద్యార్థిని విద్యార్థులు మన ప్లానింగ్ లో భాగంగా చదువుకుంటారు .కనీసం ఆదివారం ఒక్కరోజైనా వారికి నచ్చే విధంగా వారికి విరామ సమయం తీసుకొని చదువుకునేటట్లు ఉంటే వారికి మానసిక ఒత్తిడి తగ్గుతుంది.



సిరాజుద్దీన్



రవీంద్రనాథ్

విద్యాశాఖ అందరికి ఇబ్బంది కలిగే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కనీసం ఆదివారం అయినా విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి దూరం చేయాలని విద్యాశాఖకు గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ విన్నవించారు.